

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

ఆదివారం 28 సెప్టెంబర్ 2025 పేజీలు 8


# స్టైలు మారింది...
# సారు రూటు మారింది

- ప్రభుత్వ పథకాలకోసం దళారులకు డబ్బులు ఇవ్వకండి
- దళారుల అవతారం ఎత్తితే దండనే
- హెచ్చరికలనుండి చేతల్లోకి
- కలెక్షన్‌కింగ్‌లపై కేసులు
- డ్యామేజీ బ్యాచ్ ఖబడ్దార్





ఇంత కాలం అభివృద్ధి ప్రణాళికలు, ముఖ్యమంత్రి ఇతర మంత్రులను కలిసి నిధుల మంజూరి, కార్యకర్తలను కలవడం లాంటి వాటికి ప్రాధాన్యత ఇస్తూ వస్తున్న నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ రాజేశ్ రెడ్డి తన స్టైల్ మార్చుకున్నట్లు కనిపిస్తున్నది. ఎప్పుడు సాఫ్ట్‌గా కనిపించే ఆయనలో ఇప్పుడు మరోకోణం కూడా వెలుగు చూస్తుంది, నియోజకవర్గ అభివృ'ద్ధికి ఎంతో కృషాచేస్తూ అందరిలో ఒకరుగా మెలుగుతున్నా అక్కడక్కడ తమపై వ్యతిరేక విమర్శలు వస్తున్న విషయాన్ని ఆయన గుర్తించినట్లు కనిపించింది. దీంతో ఆయన తన స్టైలు ..రూటు మార్చి అందుకు కారణమవుతున్నవారి పనిపట్టే కార్యక్రమంపై దృష్టి సారించినట్లు గతకొద్దిరోజులగా జరుగుతున్న పరిణామాలు ఆయన చేస్తున్న హెచ్చరికలు స్పస్టం చేస్తున్నాయి.

**– నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మేజర్‌న్యూస్**

- దశాబ్దాల తర్వాత నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో దాదాపు మూడు దశాబ్దాల తర్వాత కాంగ్రెస్‌పార్టీకి అధికారం దక్కింది.ఎన్నో ఆటుపోట్లు, కేసులు, అరాచకాలను ఎదుర్కుని ప్రతికార్యకర్తా కసితో గత ఎన్నికల్లో పనిచేయడం జరిగింది. ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి మచ్చలేని రాజకీయజీవితం, నిగర్వి, చిరునవ్వుతో అందరితో కల్సిపోయే యువనేత విద్యావంతుడు డా.రాజేష్‌రెడ్డి వ్యక్తిత్వం, గత పాలకుపై ఉన్న వ్యతిరేకత వెరసి కాంగ్రెస్‌పార్టీ గెలుపుకు దోహదం చేసింది. నిరంతరం ప్రజల మధ్య అనుభవంతో తండ్రి వ్యవహారాలుచక్కదిద్దుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీల నెరవేర్చే ఒదుకు నిరంతరం ప్రణాళికలు వేసుకుంటూ అధికారులను సమన్వయం చేస్తుండటం ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి ముఖ్యమంత్రినికలిసి నిధుల కెటాయింపు ,మంజూరీల కోసం కృషి చేస్తున్నారు. అయితే పార్టీ పరంగా,పాలనా పరంగా ఇంటిని చక్కదిద్దుకునేవిషయంపై పెద్దగా దృష్టి పెట్టడంలేదన్నది కార్యకర్తల అభిప్రాయం. ఎమ్మెల్యేగా డా.రాజేష్‌రెడ్డి ఎన్నికయిన తర్వాత గ్రామాల్లో తిరుగుతూ శుభ అశుభకార్యక్రమాలకు ప్రతిచిన్న కార్యకర్త ఇచ్చే పిలుపు మేరకు ఇంట్లో ఒకడిగా అందరితో కల్సి పోతున్నాడు. ప్రజా సేవ ,ప్రజల్లో ఒకడిగా మమేకమయి ఓటర్లను ఆకట్టుకోవడం నిష్కల్మషంగా వ్యవహరించడం జరుగుతుంది. ఐతే తమ వెంట తిరుగుతున్న వారు వెనకాల ఏంచేస్తున్నారన్న విషయం ,తెరవెన ప్రత్యర్థులు చేస్తున్న రాజకీయ కుటిల యత్నాలను పసిగట్టడంలో విఫల మవుతున్నారన్న భావన సైతం పలువురిలో వ్యక్త మవుతున్నది.

- యువకుడిగా ప్రజల్లోకి ఎమ్మెల్లేరాజేష్‌రెడ్డి దూసుకు పోతుండగా సుదీర్ఘరాజకీయ అనుభవం, చరిత్ర కల్గిన తండ్రి కూచకుళ్ల దామోదర్ రెడ్డి పాలనలో సలహాలు సూచనలు వ్యవహారాలను చక్కదిద్దడంలో ఒక తండ్రిగా రాజకీయ గురువుగా రాజకీయ,పాలనా ఓనమాలు దిద్దుకుంటున్న కొడుకు ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డికి మార్గదర్శనం చేస్తుండటం ఎక్కడా తప్పుల్లో చిక్కుకోకుండా వ్యవహరిస్తుండటం గిట్టని వారు చిలువలు పలువలు చేసి ఎమ్మెల్యే పొలిటికల్ డ్యామేజికి చేస్తున్న ప్రనయత్నాలు పెద్దగా ఫలించడంలేదన్న భావనకూడా వ్యక్త మవుతున్నది.
- ఇంతకాలం తండ్రిలాగే సాఫ్ట్‌వేర్ అని భావిస్తున్న వారికి ఆయనలో ఉన్న హార్డ్‌వేర్ ను క్రమంగా బయటకు తీస్తున్నట్లు కాంగ్రెస్ వర్గాలుటాక్. తాము నియోజకవర్గ ప్రజలవ్యక్తిగత నియోజకవర్గ సామూహిక అభివ&బుద్ధికోసం ఎంతగా శ్రమిస్తున్నా ఎందుకిలా జరుగుతుందన్న విషయంపై ఆయన ద&బుస్టి సారించినట్లు సమాచారం ఈ క్రమంలో తమపై జరుగుతున్న తప్పుడు ప్రచారం వెనక ఇంటి దొంగల హస్తం ఉందన్న విషయాన్ని ఆయన గుర్తించినట్లు తెలుస్తుంది. క్యాంపు కార్యాలయం చుట్టూ తిరిగే కోవర్టుల పట్ల కూడా ఆయనకు కొంత దృష్టి పెట్టినట్లు తెలుస్తుంది. ఈ క్రమంలోనే మండలాలో జరిగే పలుకార్యక్రమాలలో ఎమ్మెల్యే హెచ్చరికలు చేస్తూ వస్తున్నారు. త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు రానున్న దృష్ట్యా ఇంటి దొంగల పనిపట్టక పోతే పూర్తి స్థాయి నష్టం జరిగే ప్రమాదం ఉందని అలా జరగకముందే పరిస్థితిని చక్కదిద్దే పనిలో ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి ఉన్నట్లు తెలుస్తుంది. సాధారణంగా హార్డ్ వేర్ బయట ఉండి సాఫ్ట్ వేర్ లోపల ఉండటం సహజం అయితే ఇంతకాలం తనలోని హార్డ్‌వేర్‌ను బయట కనబడకుండా ఉండిన ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి పార్టీకి వ్యక్తిగతంగా తమకు డ్యామేజీ కాకముందే మేల్కొన్నట్లు సాఫ్ట్‌వేర్‌ను పక్కకు పెట్టి హార్డ్‌వేర్‌ను బయటకు తీస్తున్నట్లు ఆయన సన్నిహిత వర్గాల బోగట్టా

**హెచ్చరికలనుండి చర్యలదాకా**

ఈ క్రమంలోనే తొలుత మండలాలలో జరిగే వివిధ కార్యక్రమాలలో ఎమ్మెల్యే పాల్గొన్న

మిగతా 2లో

# పీసీబీ నివేదికలో వాస్తవాలు లేకుంటే అన్నంత పనిచేస్తా

- అరబిందోపై అధికారుల నివేదిక కోసం ఎదురు చూస్తా
- అరబిందోను తగులబెట్టాలనే నిర్ణయాన్ని తాత్కాలికంగా వాయిదా వేస్తా
- రైతులకు న్యాయం చేయడం కోసం ఎంతకైనా తెగిస్తా
- పీసీబీ అధికారులు నిజాయితీగా నివేదిక ఇవ్వాలి
- రైతులకు అన్యాయం చేస్తున్న అరబిందోపై కఠిన చర్యలు తీసుకోవాలి
- ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి స్పస్టీకరణ



**జడ్చర్ల రూరల్, మేజర్ న్యూస్:** అరబిందో ఫార్మా కంపెనీలో కలుషిత జలాల విషయంగా తనిఖీలు చేసిన కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ) అధికారులు ఇచ్చే నివేదిక కోసం ఎదురు చూస్తానని, వారి నివేదిక చూసిన తర్వాత అరబిందో వ్యవహారంపై ఏం చేయాలో నిర్ణయిస్తానని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి స్పష్టం చేసారు. అధికారుల తనిఖీల నేపథ్యంలో ఆదివారం అరబిందో ను తగులబెట్టాలని తాను తీసుకున్న నిర్ణయాన్ని తాత్కాలికంగా వాయిదా వేస్తున్నానని చెప్పారు. గతంలో కూడా ఇలాంటి తనిఖీలు జరిగాయని వాటివల్ల ఒరిగిందేమీ లేదని, ఇప్పుడు కూడా అధికారులు ఇచ్చే నివేదికలో వాస్తవాలు లేకపోతే తాను అన్నంత పని చేస్తానని హెచ్చరించారు. పోలేపల్లి ఫార్మా సెజ్ లోని అరబిందో ఫార్మా కంపెనీలోని కలుషిత జలాలను సమీపంలోని ముద్దిరెడ్డిపల్లి చెరువులోకి మళ్లిస్తుండటంతో ఆ చెరువులోని చేపలు చనిపోతున్నాయని, ఈ నీటి కారణంగా రైతుల పొలాల్లో పంటలు కూడా దెబ్బతింటున్నాయని గతంలో అధికారులతో పాటు అసెంబ్లీలోనూ ఫిర్యాదు చేసిన అనిరుధ్ రెడ్డి శుక్రవారం అరబిందో నుంచి కలుషిత జలాలను

మిగతా 2లో

# పర్యాటక రంగంలో పేట జిల్లాను అగ్రగామిగా నిలుపుదాం

### - జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** పర్యాటక రంగం లో నారాయణ పేట జిల్లాను అగ్రగామిగా నిలుపుదామని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నా యక్ అన్నారు. జిల్లా లోని కృష్ణా మండలం లోని మూడ్ మల్ గ్రామం వద్ద గల బృహత్ శిలాయుగ నిలువు రాళ్ళ కట్టడములు దేశంలోనే అతి పెద్దవని, ఈ బృహత్ శిలా యుగ కట్టడాలు 3 వేల సంవ త్సరాల పూర్వం నిర్మించి నవని అన్నారు. ఈమూడ్‌మల్ ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసేం దుకు అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె చెప్పా రు. ప్రపంచపర్యాటక దినోత్సవాన్ని పురస్కరిం చుకుని జిల్లా కలెక్టరేట్‌లోనిసమావేశ మందిరంలో శనివారం జిల్లా టూరిజం శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమా నికి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నా యక్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలనచేసి ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడు తూ ముడు మల్ నిలువు రాళ్లకు యునె స్కో



గుర్తింపు కోసం ప్రపంచ వారసత్వ తాత్కాలిక జాబి తాలోచోటు దక్కడం తెలంగాణకు గర్వకార ణమని అన్నారు. నిలువురాళ్లకు యునెస్కో శాశ్వత గుర్తింపు లభిస్తే మాత్రం ప్రపంచస్థా యిలో ప్రత్యేక స్థానం వీటికి దక్కుతుందన్నారు. అప్పుడు అంతర్జాతీయ స్థాయిలో వీటికి ప్రాధాన్యం ఉంటుందని, అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించడంతో పాటు ఉద్యోగ అవకాశాలు, మౌలిక వసతులు మెరుగవుతాయని అన్నారు. పర్యాటకంగా అభివృద్ధి చెందుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. నిలువురాళ్ల

మిగతా 2లో

## స్టైలు మారింది... సారు రూటు మారింది

(మొదటి పేజీ తరువాయి)





సందర్భంగా బహిరంగ వేదికలపై నుండి ప్రజలను వేల్లాలం వృతా ప్రజలను ఇబ్బంది పెట్టే తమ వారికి వార్నింగ్ హెచ్చరికలు జారీ చేస్తూ వచ్చారు. ప్రభుత్వ పథకాల కోసం దళారులను నమ్ముకోవద్దని ప్రజలకు చెపుతూ ఏ అవసరం వచ్చినా నేరుగా తననను కలవాలంటూ సూచించారు. పథకాల మంజూరికోసంపేద ప్రజలనుండి డబ్బులు వసూలు చేస్తే చర్యలు తీసుకుంటానంటూ ,ఎమ్మెల్యే పేరుతోగానీ ,కాంగ్రెస్ పార్టీ పేరు చెప్పుకునిగానీ వసూళ్లు చేస్తే క్రిమినల్ కేసులు తప్పవనికూడా ఆయన హెచ్చరిస్తూ వచ్చారు. గ్రామాలలో పార్టీ నాయకులు ఎవ్వరూ దళారుల అవతారం ఎత్త వద్దని నిరుపేదల వద్ద డబ్బులు వసూలు చేస్తే సహించేది లేదని చెపుతూనే అర్హులైన వారికి క్రమంగా పథకాలు వస్తాయని దళారులకు ఎవ్వరూ డబ్బులు ఇవ్వవద్దని కూడా ఆయన తన ప్రసంగాలలో పేర్కొనడం జరిగింది. ఐతే సహజంగా ఏనాయకుడైనా పలికేటిలుక పలుకులేనంటూ తేలికగా కొందరు తీసి వేసినట్లు తెలుస్తుంది. ఈ క్రమంలోనే ఓ మండలంలో ప్రభుత్వ పథకాలకోసం కొందరి వద్ద డబ్బులు వసూలు చేసిన వ్యక్తిపై పోలీసు కేసుకూడా నమోదు చేయించి మాటల్లో కాకుండా చేతల్లో చూపించడం నియోజక వర్గంలో హాట్ టాపిక్‌గా మారింది. ఐతే ఈవిషయంలో భిన్న స్వరాలు వినిపిస్తున్నాయి . పార్టీకి చెందిన వ్యక్తులు తప్పు చేస్తే అంతర్గతంగా హెచ్చరించాలి, లేదా చర్యతీసుకోవాలిగానీ డబ్బులు వసూలు చేసిన పార్టీకి చెందిన వ్యక్తిపై కేసు నమోదు చేయించడం ఏంటన్న వాదన కూడా ఉంది. ఈ విషయంలో మరోవాదనకూడా పార్టీ వర్గాల్లో కొనసాగుతుంది. ఎమ్మెల్యేగానీ సుదీర్ఘరాజకీయ చరిత్రలో ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డిపై గానీ ఇప్పటివరకు అవినీతి మరకలు లేవు, తమకు స్వచ్ఛందంగా పనిచేసిన కార్యకర్తలు పార్టీ శ్రేయస్సు దృష్టిలో పెట్టుకుని పనిచేస్తూ అవినీతికి ఆమడ దూరంలో ఉంటామని పదే పదే చెపుతున్నా పెడచెవిన పెట్టే వారిని ఉపేక్షిస్తే ప్రజల్లో తప్పుడు సంకేతాలు వెలతాయని అలా చేసేవారికి ఇది ఒక హెచ్చరికగా ప్రజలకు సైతం భరోసా కల్పించేలా కఠినంగా వ్యవహరించక తప్పని పరిస్థితిని కల్పించడం పార్టీ గ్రామ స్థాయి నాయకులకు ఏంతవరకు సమంజసం అన్న వాదనకూడా వినిపిస్తున్నది. ఎమ్మెల్యే తండ్రి ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి నెమ్మదస్తుడే గాక తమకు హాని చేసిన వ్యక్తులను సైతం పెద్దగా పట్టించుకోకుండా ఎవరి మానాన వారు పోతారులే అన్న పద్ధతిలో సుదీర్ఘరాజకీయ కొనసాగిస్తూ వచ్చారు. అదే రాజకీయ ప్రత్యర్ధులకు ఒక వరంలా అవసరాలకు ద్విపాత్రాభినయం చేసేవారికి చనువుగా మారి రాజకీయ భవిష్యత్తుకు ఘణంగా మారిందని ఆ మెతక దనం ఎమ్మెల్యేకూడా అనుసరిస్తే నమ్మినవారే నట్టేట ముంచే ప్రమాదం లేకపోలేదని కాలానుగుణంగా ఎమ్మెల్యే అప్‌డేట్ కావల్సిన అవసరం ఉందన్న వాదన కూడా కాంగ్రెస్‌పార్టీ వర్గాల్లో వ్యక్త మవుతున్నది. ముున్ముందు తప్పు చేసేవారి పట్ల ఇలాగే కఠినంగా వ్యవహరిస్తారా ?లేక శాంపుల్‌గా రెండు కేసులు నాలుగు హెచ్చరికలతోనే సరిపెట్టుకుంటారా చూడాల్సి ఉంది.

## వీడని వర్షాలు... నిండుకుండల చెరువులు అలుగు పారుతున్న దాసు పల్లి చెరువు



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** మండలంలో మూడు నెలలుగా భారీ వర్షాలు వీడడం లేదు, వర్షాల కారణంగా మండలంలోని పలుచోట్ల చెరువులు, కుంటలు నిండిపోయి అలుగు పారుతున్నాయి, చెరువుల వద్ద కొందరు ప్రమాదకరంగా చేపల వేట సాగిస్తున్నారు, వివిధ గ్రామాల మధ్యపొంగి వాగులు పొంగి ప్రవహిస్తున్నాయి, ఆయా చోట్ల ప్రమాదకర పరిస్థితులను అధికారులు నివారించే క్రమంలో ఉదాసీనత వైఖరి అవలంబిస్తున్నారు, ఆదిలో ప్రజలకు కొంత మేరకు జాగ్రత్తలు, సూచనలు చేసినప్పటికీ ఆ తర్వాత పెద్దగా పట్టించుకోవడం లేదు, దాంతో ప్రజలు ప్రమాదకరంగా వ్యవహరిస్తున్నారు, ఇప్పటికైనా అధికారులు తగిన చర్యలు ద్వారా ప్రజలకు రక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది, దాసు పల్లి చెరువు వద్ద అలుగు దుముకుతుండగా అక్కడ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని నాలుగు ప్రవాహాన్ని తిలకిస్తున్నారు, మరోవైపు కొంతమంది ప్రమాదకర పరిస్థితిలో చేపల వేట కొనసాగిస్తున్నారు, అధికారులు అక్కడ కట్టడి చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది, అనంతసాగర్, గట్టు నెల్లికుదురు, గట్టు రాయిపాకుల, పెద్దూరు, తదితర గ్రామాల వద్ద వర్షాల కారణంగా అధికారులు వివిధ చర్యలు తీసుకోవాల్సిన ఆవశ్యకత ఉంది.

## పీసీబీ నివేదికలో వాస్తవాలు లేకుంటే అన్నంత పనిచేస్తా

(మొదటి పేజీ తరువాయి)

మళ్లీ చెరువులోకి మళ్లించడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ఈ విషయంలో పీసీబీ అధికారులకు శనివారం ఒక్క రోజు టైమ్ ఇస్తున్నానని, ఈ ఒక్క రోజులో వారు చర్యలు తీసుకోని పక్షంలో ఆదివారం ఉదయం 11 గంటలకు తాను నేరుగా అరబిందో వద్దకు వెళ్లి గతంలో ప్రకటించిన విధంగానే అరబిందోను తగులబెడతానని అల్టిమేటం జారీ చేసిన విషయం కూడా అందరికీ తెలిసిందే. ఈ విషయం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం కలిగించిన నేపథ్యంలో అనిరుధ్ రెడ్డి హెచ్చరించిన మేరకు పీసీబీ అధికారులు శనివారం హుటాహుటిన సెజ్ కు వచ్చి అరబిందో ఫార్మాలో తనిఖీలు నిర్వహించడంతో పాటుగా కలుషిత జలాలను మళ్లించిన ప్రాంతాన్ని కూడా పరిశీలించారు. తాము తనిఖీలలో గుర్తించిన అంశాలపై నివేదికను ఉన్నతాధికారులకు సమర్పిస్తామని చెప్పారు. శనివారం మీడియాకు పంపిన ప్రకటనలో ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ఈ అంశంపై స్పందిస్తూ, తానుకోరిన విధంగా పీసీబీ అధికారులు చర్యలు తీసుకోవడంలో భాగంగా తనిఖీలు చేసిన కారణంగా ఆదివారం తాను అరబిందోను తగులబెడతానన్న నిర్ణయాన్ని తాత్కాలికంగా వాయిదా వేస్తున్నానని, తనిఖీల అనంతరం పీసీబీ అధికారులు ఇస్తామన్న నివేదిక కోసం ఎదురుచూస్తామని చెప్పారు. ఈ నివేదికను చూసిన తర్వాత అరబిందో విషయంగా ఏం చేయాలో నిర్ణయిస్తామని తెలిపారు. గతంలోనూ తాను పీసీబీ అధికారులకు ఫిర్యాదులు చేయడం, వారు ఇలాంటి అరబిందోలో నిర్వహించడం జరిగిందని గుర్తు చేశారు. శుక్రవారం అరబిందో నుంచి కలుషిత జలాలు చెరువులోకి మళ్లించిన వీడియోలను కూడా తాను మీడియాకు విడుదల చేసిన విషయాన్ని ప్రస్తావించారు. అరబిందో నుంచి కలుషిత జలాలను ముద్దిరెడ్డిపల్లి చెరువులోకి మళ్లిస్తున్న మాట వాస్తవమని, దీని వల్ల రైతులు నష్టపోతున్నది కూడా నిజమేనని, అయితే ఈ వాస్తవాలు పీసీబీ అధికారుల నివేదికలో కనబడకపోతే తాను అన్నంత పని చేస్తానని మరోసారి హెచ్చరించారు. పీసీబీ అధికారులు ఎవరి ఒత్తిళ్లకు తలొగ్గకుండా నిజాయితీగా తమ నివేదికను ఇవ్వాలని అనిరుధ్ రెడ్డి కోరారు. కాగా శనివారం అరబిందోలో తనిఖీలు నిర్వహించిన పీసీబీ అధికారుల్లో జాయింట్ చీఫ్ ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్, పీసీబీ ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్, పీసీబీ ఏఇ, జీఎం ఇండస్ట్రీస్ తదితర అధికారులు ఉన్నారు.

## పర్యాటక రంగంలో పేట జిల్లాను అగ్రగామిగా నిలుపుదాం

(మొదటి పేజీ తరువాయి)

పరిరక్షణకు చర్యలు తీసుకుం టామని, పర్యాటక, చారిత్రక, పరిశోధన కేంద్రంగా తీర్చిదిద్దు తామని వివరించారు. గత మార్చిలో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు నిలువు రాళ్ళ ను పరిశీలించారని, ఈ ప్రాంతాన్ని పర్యాటక పరంగా తీర్చిదిద్దేందుకు ఆదేశించడం జరిగిందని తెలిపారు. ఈ ప్రాం తంలో లే అవుట్ తో పాటు ఒక మ్యూజియం, అన్ని వసతులతో కూడిన కాటేజ్ లను నిర్మించేందుకు కృషి చేస్తామని ఆమె తెలిపారు. నిలువు రాళ్ళ పరిరక్షణ, వస తి సౌకర్యాల ఏర్పాటుకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశామని, ఈ ప్రాంతాన్ని పర్యాటక పరంగా ఎలా అభివృద్ధి చేయాలి? ఏమేమి సౌకర్యాలు కల్పించాలనే యాక్షన్ ప్లాన్ తో ముందుకు వెళ్తామని కలెక్టర్ చెప్పారు. మూడుమల్ నిలువు రాళ్ళ గురించి భవిష్యత్ తరాలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. పాఠశాలలు, కళాశాలలో విద్యార్థులకు మూడ్ మల్ నిలువు రాళ్ళ విశిష్టత గురించి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా తెలియ జేయాలని ఆమె సూచించారు. ఈ సందర్భం గా కలెక్టర్ అందరికి ప్రపంచ పర్యాటక దినోత్సవ శుభాకాం క్షలు తెలిపారు. కార్యక్రమం లో భాగంగా హైదరాబాద్ నుంచి వచ్చిన డా. ప్రవీణ్ రాజ్ మూడ్ మల్ నిలువు రాళ్ళ విశిష్టత ను, నిలువు రాళ్ళ వరసలను ప్రాచీన కాలంలో కాల గణనానికి ఉపయోగించి ఉంటారని, ఇక్కడ నక్షత్ర సప్తర్షి మండ లం, సింహరాశి, ధ్రువ నక్షత్రం కనిపిస్తాయని, ఈ ఆధారాలు ప్రాచీన మానవుల ఖగోళ శాస్త్ర జ్ఞానాన్ని సూచిస్తాయని పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం ప్రపంచ పర్యాటక దినో త్సవం సందర్భంగా ఇటీ వల పాఠశాల కళాశాల స్థాయిలో విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన విజేతలకు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ప్రశంసా పత్రాల ను అందజేశారు. కార్యక్రమ ప్రారంభంలో మక్తల్ కు చెంది న ఆధ్య కళ నాట్య మండలి నేతృత్వంలో చిన్నారులు చేసిన భరతనాట్య నృత్య ప్రదర్శనలు అందరినీ ఆకట్టు కోగా నృత్యం ప్రదర్శించిన చిన్నారులను కలెక్టర్ శాలువా తో సత్కరించారు. ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని ఎంతో ఘనంగా నిర్వహించిన డిపిఆర్ఓ,టూరిజం శాఖ అధికారి ఎం.ఏ. రషీద్ ను ఈ సందర్భంగా కలెక్టర్ ప్రత్యేకం గా అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచి త్ గంగ్వార్, ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్, కలెక్టరేట్ ఏవో జయసుధ, , బీసీ సంక్షే మ శాఖ అధికారి ఖలీల్, తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల బృందం, కలెక్టరేట్ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## యువతకు ఉపాధి అవకాశాలు : ఎమ్మెల్యే



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్కిల్ డెవలప్మెంట్ కొత్త కోర్సుల వల్ల నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మెండుగా వస్తాయని టీపీసీసీ ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. శనివారం అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం మన్ననూరు ఆర్ఐటిఐ సముదాయంలో నూతనంగా ఏర్పాటుచేసిన స్కిల్ డెవలప్మెంట్ కోర్సు భవనాల ను వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు, యువత, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వార్డుల రిజర్వేషన్లు ఖరారు



**నవాబుపేట మేజర్ న్యూస్:** మండల స్థాయి ఆయా పార్టీల నాయకుల సమ క్షంలో మండల పరిధిలోని 42గ్రామపంచాయతీలలో 354వార్డులకు రిజర్వేషన్లు శనివారం ఎంపీడీవో జయరాం నాయక్ ఆధ్వర్యంలో రిజర్వేషన్లను ఖరారు చేశారు. 8గ్రామ పంచాయతీలను గిరిజనులకు, 34 గ్రామపంచాయతీలలో అందరికీ రిజర్వేషన్లు కల్పించినట్లు అందులో కొన్నింటిని స్త్రీలకు కేటాయిస్తూ లక్కీ డ్రాలో రిజర్వేషన్లను ఎంపిక చేసినట్లు ఎంపీడీవో జయరాం నాయక్ తెలిపారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మాడెమోని నరసింహులు,ఏఎంసీ చైర్మన్ హరలింగం, కాంగ్రెస్ మండల అధ్యక్షులు రామచంద్రయ్య, బిజెపి మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ, మాజీ ఎంపీపీ శ్రీనయ్య, ప్రతాప్, కృష్ణయ్య గౌడ్, సత్యం, ఆనంద్, గణేష్ చారి, బింక వెంకటయ్య, నరేష్, శ్రీనివాస్, మచ్చేందర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కురుమూర్తి స్వామిని దర్శించుకున్న అడిషనల్ కలెక్టర్ మధుసూదన్ నాయక్

**చిన్నచింతకుంట. మేజర్‌న్యూస్:** చిన్న చింతకుంట మండల పరిధిలోని అమ్మాపూర్ గ్రామ సమీపంలో వెలిసిన శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానం లో శనివారం మహబూబ్నగర్ జిల్లా అడిషనల్ కలెక్టర్ మధుసూదన్ నాయక్ ఆలయంలోని స్వామి వారిని దర్శించుకున్నారు అర్చక స్వాములు అడిషనల్ కలెక్టర్ కు ప్రత్యేక పూజలు చేసి శాలవతో సన్మానించారు. ఆయన వెంట తహసీల్దార్ కె ఎల్లన్న మండల గిర్దవర్ అహ్మద్ అమీర్ ఆలయ ముఖ్య అర్చకులు వెంకటయ్య లక్ష్మీనరసింహస్వామి పాల్గొన్నారు

## వాయుగుండం ప్రభావంతో పొంగి పొర్లుతున్న వాగులు, వంకలు : నిలిచిన రాకపోకలు

### - నీటి ప్రవాహాన్ని పరిశీలించిన అదరపు కలెక్టర్ మధుసూదన్ నాయక్



**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** వాయుగుండం ద్రోని ప్రభావంతో కురుస్తున్న అకాలవర్షాలకు వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. మండలంలోని ఊకచెట్టు వాగు, మన్నేవాగులు నిండుకుండలా ప్రవహిస్తున్నాయి. కోయిల్ సాగర్ గేట్లు ఎత్తడంతో వరద నీరు భారీగా ఊక చెట్టు వాగులోకి రావడంతో అల్లిపూర్ సమీపంలోని వంతెన పైన నీటి ప్రభావం ప్రవహించడంతో రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేశారు.నీటి ప్రవాహాన్ని అదరపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ పరిశీలించారు. ఎప్పటికప్పుడు అధికారులు వంతెనల వద్ద అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. నీటి ప్రవాహ ఉధృతి పెరగడంతో తహసీల్దార్ ఎల్లన్న ను అడిగి తెలుసుకున్నారు .వంతెన వద్ద ఎలాంటి ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.వడ్డేమాన్, ధమగ్నాపూర్ మధ్య ప్రవహించే మన్నే వాగు వంతెన పైనుంచి వరద నీరు ప్రవహించడంతో రాకపోకలపై అధికారులు ప్రజలను అప్రమత్తం చేశారు.ప్రమాదమని తెలిసినా వాహనదారులు వంతెన పై వరదనీటి నీ దాటేందుకు ప్రయత్నిస్తున్నారు.అక్కడ స్థానిక ఎస్సై ఎస్ కృష్ణ ఓబుల్ రెడ్డి ఎవరు కూడా వంతెన దాటరాదని వాహనదారులు, ప్రజలకు సూచించారు.అక్కడ పరిస్థితిని ఆయన పర్యవేక్షించారు.నెల్లి కొండి, సీతారాంపేట గ్రామాల మధ్యలో లెవెల్ బ్రిడ్జిపై నుంచి వరద నీరు ఉధృతంగా ప్రవహించడంతో రెండు గ్రామాల ప్రజలకు రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో ఆయా గ్రామాల ప్రజలు అవస్థలు పడ్డారు.అకాల వర్షాల కారణంగా వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. ప్రజలు వరద నీటిని దాటేందుకు ప్రయత్నించరాదని అధికారులు సూచిస్తున్నారు.

## వచ్చేస్తానికే ఎలక్షన్లో లక్నారం గ్రామాన్ని అభివృద్ధి చేసే నాయకుడు ఎవరు

### - ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్

### - నాగర్కర్నూల్ జిల్లా ఆవంచ సల్వాచారి



**తెలకపల్లి మేజర్‌న్యూస్:** స్థానిక సర్పంచి ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికల్లో లక్నారం గ్రామ ప్రజల సమస్యలు తీర్చి లక్నారం గ్రామాన్ని అభివృద్ధి చేసే నాయకుడు ఎవరని గ్రామ ప్రజలు గ్రామ యువత యువకులు ఎదురుచూస్తున్నారు అయితే లక్నారం గ్రామంలో వీధిలైట్లు లింకు రోడ్లు మిషన్ భగీరథ వాటర్ పరిస్థితి పారిశుద్ధ్య పనులపై పశువుల దావకాన డ్రైనేజీలు అక్కడక్కడ సిసిరోడ్లు నాణ్యత లేకుండా వేసిన రోడ్లపై దృష్టి పెట్టి తక్షణమే స్పందించే నాయకుడు ఎవరు అనేదానిపై లక్నారం గ్రామ ప్రజలు ఈసారైనా తమ ఓటు ద్వారా మంచి నాయకున్ని ఎన్నుకోవాలని గ్రామప్రజలు గ్రామ యువత యువకులుఆశిస్తున్నారు గ్రామాన్ని ఒక దాటిపై నడిపే నాయకుడు ఎవరనేది గ్రామ ప్రజలు తమ ఓటు ద్వారా తేల్చి చెప్పాలని అనుకుంటున్నారు.

## కార్మికుల సంక్షేమం మరిచిన రాష్ట్ర ప్రభుత్వం: తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం

### - రాష్ట్ర కోశాధికారి యల్క సోమయ్య గౌడ్




**పాలమూరు మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం కార్మిక సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కోశాధికారి ఎల్క సోమయ్య గౌడ్ విమర్శించారు. శనివారం సిఐటి జిల్లా కార్యాలయంలో జరిగిన ఆ సంఘం జిల్లా ఎనిమిదవ మహాసభల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కార్మికుల వెల్ఫేర్ బోర్డు నిధులను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు మళ్లించే చర్యలను వెంటనే నిలిపేయాలని, జీవో నెం. 12 సవరించి సంక్షేమ పథకాలు వెల్ఫేర్ బోర్డు నుండే కార్మికులకు నేరుగా అందించాలని డిమాండ్ చేశారు. మహాసభ అనంతరం తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడిగా గోనెల రాములు, కార్యదర్శిగా వర్ద గాలన్నలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సిఐటీయూ రాష్ట్ర నాయకులు కిల్లె గోపాల్ జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి, వరద లక్ష్మయ్య, పగడాల వెంకటయ్య,కృష్ణయ్య సుజాత,మండల ప్రతినిధులు పాల్గొన్నారు.

## త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ మార్చాలి

### -సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ రాములు



**పాలమూరు మేజర్ న్యూస్:** మహబూబ్నగర్ జిల్లాలోని బాలనగరం మండలంలో త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ ను మార్చాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ. రాములు డిమాండ్ చేశారు. శనివారం బాలానగర్ మండలంలోని రింగ్ రోడ్ కోసం భూములు సేకరించిన 11 గ్రామాల రైతులతో కలిసి కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం త్రిబుల్ ఆర్ మూడో అలైన్మెంట్ తీసుకోవడం వల్ల పేద గిరిజన, దళిత, బలహీన వర్గాల రైతులు తీవ్రంగా నష్ట పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో సేకరించిన రెండో అలైన్మెంట్ తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే అలైన్మెంట్ మార్చే వరకు ఆందోళన చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దీప్లా నాయక్, రాజ్ కుమార్, భరత్, సురేష్, నిర్వాసిత రైతులు కృష్ణయ్య, శ్రీను నాయక్, రమేష్ నాయక్, శ్రీశైలం, రాములు, కిషన్, యాదమ్మ, లక్ష్మమ్మ ఆయా గ్రామాల నిర్వాసిత రైతులు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు, బడుగు బలహీన వర్గాల నాయకుడు, తెలంగాణ ఉద్యమ నిర్మాత పద్మశాలి పితామహుడు కీర్తిశేషులు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 110 వ జయంతిని పద్మశాలి సంఘం అధ్యక్షులు కోట కిషోర్ ఆధ్వర్యంలో శనివారం పద్మశాలి కమ్యూనిటీ హాల్ లో ఘనంగా జరుపుకున్నారు. పద్మశాలి కుల బాంధవులు బాపూజీ గారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో తెలంగాణ రాష్ట్ర సాధనలో తొలి మలి దశ ఉద్యమంలో బాపూజి ఉద్యమాన్ని ముందుండి నడిపించారని తెలిపారు. 1969లో తెలంగాణ రాష్ట్రం కోసం తన మంత్రి పదవికి రాజీనామా చేసిన గొప్ప వ్యక్తి. జలదృశ్యంలో తన ఇంటిని టిఆర్ఎస్ పార్టీ కార్యాలయానికి ఇచ్చిన మహోన్నత వ్యక్తి బాపూజి గారని. అచ్చంపేట లో బాపూజీ గారి విగ్రహం ఏర్పాటు చేయాలని కోరారు. బాపూజీ గారి జీవితచరిత్రను పాఠ్యాంశంగా చేర్చాలని కోరారు. నేటి యువత కొండ లక్ష్మణ్ బాపూజీ గారు చూపిన మార్గాలను అనుసరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. కొండ లక్ష్మణ్ బాపూజీ గారి జయంతిని ప్రభుత్వ పరంగా నిర్వహిస్తున్నందుకు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి యువజన సంఘం జిల్లా అధ్యక్షులు కోట కిషోర్, పులిజాల రమేష్, దాసు శ్రీనివాసులు, పులిజాల యాదగిరి, వనం పర్వతాలు, దాసపత్రి శకుంతల, సత్యనారాయణ, ధనరాజ్, మల్లికార్జున్, రమేష్, భానుప్రసాద్, సుధాకర్, సైదులు, శ్రీనివాసులు, సాయిబాబు, వెంకట్, మహేష్, రవికుమార్ లు పాల్గొన్నారు.

## ఉచిత న్యాయ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

### - జిల్లా జడ్జి కె.కళ్యాణ్ చక్రవర్తి






**పాలమూరు మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యలను న్యాయబద్ధంగా పరిష్కరించుకునేందుకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించనున్న లీగల్ ఎయిడ్ క్లినిక్ ద్వారా అందించే ఉచిత న్యాయ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఇంఛార్జీ ప్రిన్సిపాల్, జిల్లా జడ్జి కె.కళ్యాణ్ చక్రవర్తి అన్నారు. శనివారం హన్వాడ మండల తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో లీగల్ ఎయిడ్ క్లినిక్ ను ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటుచేసిన న్యాయ అవగాహన సదస్సులో మాట్లాడారు. ప్రజలకు సత్వర న్యాయం అందేలా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కృషి చేస్తుందన్నారు. లీగల్ ఎయిడ్ క్లినిక్ ద్వారా పరిష్కారమయ్యే సమస్యలను రాజీ మార్గంలో పరిష్కరించుకోవాలని సూచించారు. చిన్నచిన్న తగాదాలతో గ్రామీణ ప్రాంతాల ప్రజలు సమయం వృధా చేసుకుంటున్నారని, న్యాయ సేవ అధికార సంస్థ ప్రజలకు వివిధ రూపాల్లో న్యాయ సేవలు అందిస్తూ చట్టాలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు న్యాయ సేవలు అందించేందుకు ఏర్పాటు చేసిన లీగల్ ఎయిడ్ క్లినిక్ ను ప్రజల సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి డి ఇందిర మాట్లాడుతూ ప్రజలకు చట్టాలపై కనీస అవగాహన అవసరం అన్నారు. అందుకోసం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో లోక్ అదాలకు ద్వారా సత్వర న్యాయం, ఉచిత న్యాయ సహాయం, అవగాహన సదస్సుల నిర్వహణ వంటి కార్యక్రమాల ద్వారా కోర్టులు ప్రజల వద్దకు వస్తున్నట్లు తెలిపారు. హన్వాడ తాసిల్దార్ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన లీగల్ ఎయిడ్ క్లినిక్ లో సమస్యలపై వచ్చే ప్రజలకు న్యాయ సహాయంతో పాటు న్యాయపరమైన సూచనలు, సలహాలు అందించడం జరుగుతుందని, అందుకోసం పారా లీగల్ వాలంటీర్ యాదయ్య ను నియమించడం జరిగిందని తెలిపారు. ఏళ్లుగా పరిష్కారం కాని సమస్యలను లీగల్ ఎయిడ్ క్లినిక్ ద్వారా పరిష్కరించుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. చట్టాలపై అవగాహన కల్పించేందుకు గ్రామాల్లో అవగాహన సదస్సులను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఎక్సైజ్ కోర్టు మెజిస్ట్రేట్ రవిశంకర్ మాట్లాడుతూ కేసుల్లో ఇరుక్కోవద్దని సూచించారు. పరిష్కారం కేసులను రాజీమార్గంలో పరిష్కరించుకునే అవకాశం ఉందన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు అనంతరెడ్డి మాట్లాడుతూ రాజీమార్గమే రాజమార్గమని అన్నారు. కేసుల్లో ఇరుక్కొని ఇబ్బందులు పడకుండా ప్రజలకు ఉచిత న్యాయ సేవలు అందించేందుకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కృష్ణ నాయక్, ఎంపీడీవో యశోదమ్మ, డిఫెన్స్ కౌన్సిల్ చీఫ్ రవి నాయక్, యోగేశ్వర్ రాజ్ పాల్గొన్నారు.

## నూరు శాతం సబ్సిడీపై రైతులకు నాణ్యత కలిగిన వేరుశనగ విత్తనాల పంపిణీ

### - ఐజ పట్టణంలో విత్తనాల పంపిణీలో పాల్గొన్న ఎమ్మెల్యే విజయుడు



**ఐజ మేజర్ న్యూస్ :** ఐజ పట్టణ కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ గంజి లోని రైతు వేదిక వద్ద శనివారం రోజు నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్ పథకంలో భాగంగా రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ ఐజ వారు రైతులకు .ఐజ మండల వివరాలు వేరుశెనగ ( జీజేజి 32 , 2936 ప్యాకెట్లు , ఒక్కొక్కటి 20 కేజీల చొప్పున , మొత్తం 587 కింటాలు ), ఇదే వేరుశనగ ( గిరినార్ 5 , 500 ప్యాకెట్లు ఒక్కొక్కటి 30 కేజీల చొప్పున , మొత్తం 150 కింటాలు ) ఇటిక్యాల మండల వివరాలు వేరుశెనగ ( జీజేజి 32 , 2936 ప్యాకెట్లు , ఒక్కొక్కటి 20 కేజీల చొప్పున , మొత్తం 587 కింటాలు ) , ఇదే వేరుశనగ ( గిరినార్ 5 , 500 ప్యాకెట్లు ఒక్కొక్కటి 30 కేజీల చొప్పున , మొత్తం 150 కింటాలు ) ఒక్క పట్టాదారు రైతుకు రైతు ఉత్పత్తిదారుల సంఘంలో సభ్యత్వం కలిగిన వారికి గుంధ్య 30 కేజీలు లేదా గుద్దలు 60 కేజీల చొప్పున ఒక్క ఎకరంకు ఉచితంగా ఆలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు విజయుడు చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే , జిల్లా సాంకేతిక అధికారి మహాలక్ష్మి వారు మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి నాణ్యత కలిగి సబ్సిడీ వేరు శనగ విత్తనాల రైతులు వాడడం వల్ల వ్యవసాయ రంగంలో తక్కువ పెట్టుబడి తో ఎక్కువ రాబడి వస్తుందని. వ్యవసాయ రంగం అనేది భారతదేశానికి వెన్నెముక లాంటిది కాబట్టి మన వ్యవసాయ రంగాన్ని ముందుకు తీసుకెళ్లాలని వారన్నారు. ఐజ ఎఫ్ పి ఓ సభ్యులు 972 మంది, ఇటిక్యాల ఎఫ్ పి ఓ సభ్యులు 660 మంది ఉన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు అధ్యక్షుడు పోతుల మధుసూదన్ రెడ్డి ,ఇటిక్యాల సింగిల్ విండో అధ్యక్షులు యుగేందర్ రెడ్డి, అయిజ మండల బి ఆర్ ఎస్ ఇన్‌చార్జి వావిలాల రంగారెడ్డి,జిల్లా వ్యవసాయ అధికారి సక్రియ నాయక్ మండల వ్యవసాయ అధికారులు కే. జనార్దన్, యం. రవి కుమార్, జిల్లా సాంకేతిక వ్యవసాయ అధికారి మహాలక్ష్మి,టి. సుధాకర్ గౌడ్అయిజ %ఇ% ఇటిక్యాల వ్యవసాయ విస్తరణ అధికారులుఅయిజ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ మాల నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా ప్రధాన కూడదు రాకపోకలకు తప్పని అవస్థలు



**తెలకపల్లి మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో ప్రధాన కూడళ్ళు ప్రమాదకరంగా మారాయి, ప్రజల రాకపోకలకు తీవ్ర అసౌకర్యంగా మారి అగచాట్లకు గురవుతున్నారు, మండల కేంద్రం ప్రయాణ ప్రాంగణం, ప్రధాన కూడలి అయిన నెహ్రూ చౌరస్తాలో మూడు నెలలుగా భారీ వర్షాల కారణంగా గుంతల మయంగా మారి పాదచారులు, వాహనదారుల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు, సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా తమకు ఏమి పట్టనట్లు చోద్యం చూస్తున్నారు, ఫలితంగా వాహనదారులు గుంతలలో జారిపడుతూ ప్రమాదాలకు గురవుతూ గాయాల పాలవుతున్నారు, ప్రజా పాలనలో ప్రజల దురవస్థలను, సమస్యలను పట్టించుకునే నాథుడే లేక పోవడంతో తీవ్ర ఆందోళన వ్యక్తం అవుతుంది, ప్రధాన కూడళ్ల వెంట గల గుంతలలో మొరం మట్టిని తరలించి తగిన మరమ్మతుల ద్వారా పూడ్చి రాక పోకల ఇబ్బందులు తొలగించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు, నెలల తరబడిగా కూడళ్లలో ప్రజలు ప్రత్యక్ష నరక యాతన చూస్తున్నారు, ఇప్పటికైనా గ్రామ పంచాయతీ కార్యదర్శి, తహసిల్దార్, ఎంపీడీవో, తదితరులు స్పందించి కూడళ్ల గుంతలను మొరమట్టితో పూడ్పించి రాకపోకలకు గల ఇబ్బందులు తొలగించి ఆదుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## కొండారెడ్డిపల్లి గ్రామంలో నేడు మంత్రుల పర్యటన



**వంగూరు మేజర్‌న్యూస్:** మండలపరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామానికి నేడు రాష్ట్ర మంత్రులు రానున్నట్లు శనివారం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. కొండారెడ్డిపల్లి గ్రామ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం మొత్తం రూ. 91.71 కోట్లఅంచనా వ్యయంతో మంజూరు చేయబడ్డ అభివృద్ధి పనులకు మంత్రులు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు దామోదర్ రాజనర్సింహ జూపల్లి కృష్ణారావు వాకాటి శ్రీహరి ఎంపీ మల్లు రవి ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి ఎమ్మెల్యేలు డా. వంశీకృష్ణ కసిరెడ్డి నారాయణరెడ్డి డా. కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి హాజరుకానున్నారని తెలిపారు. మంత్రులు ఆదివారం ఉదయం 12 గంటలకు కొండారెడ్డిపల్లి గ్రామానికి చేరుకొని తాగునీటి సరఫరా పథకాలు గ్రామంలోని రహదారి విస్తరణ మరమ్మత్తులు డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల పాఠశాల భవనాల నిర్మాణం ఆరోగ్య కేంద్రాలలో సదుపాయాలు విద్యుత్ సరఫరా మెరుగుదల గృహ నిర్మాణ సంబంధిత సదుపాయాలు పాల శీతలీకరణ కేంద్రం ప్రారంభోత్సవం నూతనంగా ఏర్పాటు చేసిన బ్యాంక్ ప్రారంభం చిల్డ్రన్స్ పార్క్ వ్యాయామశాల మౌలిక వసతుల కల్పనకు ప్రారంభోత్సవాలు శంకుస్థాపన లు చేయనున్నారని తెలిపారు. దీంతోపాటు గ్రామ అభివృద్ధి ప్రజా సమస్యల పట్ల నేరుగా ప్రజలతో మాట్లాడ నున్నట్లు ఆయన తెలిపారు.

## డిగ్రీ కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు



**వనపర్తి టౌన్ మేజర్‌న్యూస్:** వనపర్తి జిల్లా కేంద్రంలోని స్థానిక డిగ్రీ కళాశాలలో రాష్ట్రవ్యాప్త బతుకమ్మ సంబరాలలో భాగంగా కళాశాల లో బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు తిరొక్క పువ్వులతో బతుకమ్మలను అలంకరించి, ఆటపాటలతో సందడి చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ %చీ%. నాగరాజు మాట్లాడుతూ, "బతుకమ్మ పండుగ తెలుగు సాంస్కృతిక ప్రత్యేకతకు ప్రతీక. ఇలాంటి వేడుకలు విద్యార్థుల్లో ఐక్యతను పెంపొందిస్తాయి" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్స్ %ణ%. చంద్రమౌళి, చంద్ పాషా, అధ్యాపకులు ఆధ్యాపుకు రాళ్ల వారణాసి కల్పన దివ్య మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారని తెలియజేసారు.

# ప్రతి ఒక్కరూ భక్తి భావం కలిగి ఉండాలి

### - ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి







**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరూ భక్తి భావం కలిగి ఉండాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శనివారం కల్వకుర్తి పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి దేవాలయంలో 37వ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యేకు ఆలయ ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ జూలూరి రమేష్ బాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షులు గద్దె రవి ఆధ్వర్యంలో ఆలయ పూజారులు పూర్ణకుంభంతో ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు, ఆరవ రోజు అమ్మవారు లలిత త్రిపుర సుందరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు, మహిళ సంఘం ఆధ్వర్యంలో 108 మంది మహిళలచే ఏర్పాటు చేసిన మణిద్వీప వర్ణన పూజ కార్యక్రమం నిర్వహించారు. దేవాలయంలో ప్రతి సంవత్సరం దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహించడం అభినందనీయమని ఈ ఉత్సవాలు పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని ఎమ్మెల్యే తెలిపారు. ఆనతరం ఎమ్మెల్యే ను, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ నెంబర్ ఠాకూర్ బాలాజీ సింగ్, నాయకులు ఆనంద్ కుమార్, విజయ్ కుమార్ రెడ్డి తదితరులను దేవాలయం చైర్మన్ ఫౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ బాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గందె రవి కమిటీ సభ్యులు శాలువా మెమొంటోతో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా భోజన ప్రసాదాలు అందజేశారు, ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ ఠాకూర్ బాలాజీ సింగ్, నాయకులు ఆనంద్ కుమార్, విజయ్ కుమార్ రెడ్డి, సంజీవ్ యాదవ్, శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు జిల్లెల్ల రాములు, రమ కాంత్ రెడ్డి, చంద్రకాంత్ రెడ్డి, రాహుల్, సురేందర్ రెడ్డి, ఆర్యవైశ్య సంఘం నాయకులు, భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఆధునాతన సాంకేతిక కేంద్రం నూతన భవన ప్రారంభించిన కలెక్టర్



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** యువతను అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్‌లో శిక్షణ పొంది, ఆధునిక నైపుణ్యాలను అభ్యసించి, భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అన్నారు. గద్వాల్ పట్టణంలోని ఆధునాతన సాంకేతిక కేంద్రం నూతన భవన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లు ద్వారా యువతకు నాణ్యమైన నైపుణ్య శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు విద్యార్థులకు అందించేందుకు టాటా సంస్థ సహకారంతో వివిధ కోర్సులు ఏ.టి.సి లో విద్యార్థులకు నేర్పిస్తున్నామని అన్నారు. మన జిల్లాలో ఏ.టి.సి లో 172 మంది విద్యార్థులు శిక్షణ పొందుతున్నారని తెలిపారు. జిల్లాలో ప్రభుత్వం ఈ సెంటర్ ఏర్పాటు కోసం రూ.45 కోట్లు ఖర్చు చేసిందని, ప్రతి విద్యార్థికి 2,000 స్టైపెండ్ అందించనున్నట్లు తెలిపారు. అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లు విద్యార్థులకు ఆధునిక సదుపాయాలు, ప్రపంచ స్థాయి ల్యాబ్‌లు, ఇండస్ట్రీ 4.0 మెషినరీతో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్,మిషన్ లెర్నింగ్, రోబోటిక్స్, కంప్యూటర్ ఆధారిత డిజైన్ వంటి నైపుణ్యాలను, నిపుణుల పర్యవేక్షణలో రియల్‌టైంశిక్షణతో అందిస్తున్నామని తెలిపారు. భారతదేశంలో నూటనలభై కోట్ల జనాభాలో యువత ప్రధాన శక్తిగా ఉండగా, ఈ సమకాలీన ప్రపంచంలో ఉన్నత స్థాయికి చేరడానికి నైపుణ్యాలు అత్యంత కీలకమని తెలిపారు. జపాన్,సౌత్ ఆఫ్రికా, జర్మనీ వంటి దేశాల్లో జనాభా తక్కువగా ఉండటంతో, మంచి నైపుణ్యాలను అభ్యసించిన యువత ఆ దేశాల్లో వెళ్ళి అన్ని రంగాల్లో విజయం సాధించగలరని తెలిపారు.ప్రతి సంవత్సరం లక్షలాది ఇంజనీర్లు పాస్ అవుతున్నప్పటికీ సరైన నైపుణ్యాలు లేక ఉద్యోగాలు రాకపోవడం సాధారణ సమస్యగా ఉండటం వలన,ప్రతి విద్యార్థి తన స్కిల్స్‌ను అభివృద్ధి చేసుకుని అన్ని రంగాల్లో ముందుకు వెళ్లడం అత్యవసరమని ఆయన చెప్పారు. మంచి నైపుణ్యాలను అభ్యసిస్తే, దేశంలోనే కాక,జపాన్, సౌత్ కొరియా,జర్మనీ వంటి ఇతర దేశాల్లోనూ అన్ని రంగాల్లో సులభంగా ఉద్యోగ అవకాశాలను పొందగలరని తెలిపారు. హైదరాబాద్ మల్లేపల్లి ఐటీఐ వేదికగా అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్స్ ( ఏటిసిఎస్) ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నిర్వహించగా,జిల్లా కలెక్టర్ ఆ కార్యక్రమాన్ని అందరితో కలిసి వీక్షించారు. ఈ కార్యక్రమంలో సహాయ లేబర్ కమిషనర్ మహేష్ కుమార్,జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి ప్రియాంక, ఐటిఐకళాశాల ప్రిన్సిపల్ సత్యనారాయణ,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల బాటలో నడవాలి - ప్రిన్సిపల్ డా కరుణాకర్ రెడ్డి



**మహబూబ్‌నగర్ పియు మేజర్‌న్యూస్:** పాలమూరు విశ్వవిద్యాలయం కళాశాల ఆఫ్ ఎడ్యుకేషన్‌లో శనివారం తెలంగాణ ఉద్యమ పితామహుడు, రైతు హృదయ సమ్రాట్, స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ మంత్రి కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతిను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి అతిథిగా డాక్టర్ ఆదేర్ల కరుణాకర్ రెడ్డి హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. కరుణాకర్ మాట్లాడుతూ,కొండ లక్ష్మణ్ బాపూజీ నిజాయితీ, త్యాగం, సాదాసీదా జీవనం, తెలంగాణ పట్ల ఉన్న అంకితభావం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం. ఆయన తెలంగాణ ఉద్యమంలో తన వృద్ధాప్యాన్ని కూడా పణంగా పెట్టి ఆఖరి వరకు పోరాడారని గుర్తు చేశారు.రైతుల కోసం చేసిన పోరాటం ఆయనను 'రైతు హృదయ సమ్రాట్'గా నిలబెట్టిందన్నారు. ఈ తరహా మహనీయుల జీవితాలు విద్యార్థులకు మార్గదర్శనం చేయాలి అని అన్నారు. ఈ సందర్భంగా "బాపూజీ జీవితం మనకు క్రమశిక్షణ, అంకితభావం, సమాజ సేవ పట్ల కర్తవ్యాన్ని నేర్పుతుంది. ఆయన తెలంగాణ సాధనలో చేసిన త్యాగాలు నిత్యం స్ఫూర్తి నింపుతాయి" అని గుర్తుచేశారు. కళాశాల అధ్యాపకులు మాట్లాడుతూ ,బాపూజీ నిరాడంబర జీవనం, సమాజపట్ల ఆయన అంకితభావం నేటి తరానికి మార్గదర్శకంగా ఉండాలన్నారు. విద్యార్థులు ఆయన ఆదర్శాలను అనుసరిస్తే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ బషీర్ అహ్మద్, డాక్టర్ రాజ్ కుమార్, డాక్టర్ ఎస్.ఎన్.అర్జున్ కుమార్, డాక్టర్ విశ్వనాథ్, డాక్టర్ జయ నాయక్, డాక్టర్ విజయలక్ష్మి, డా.అరుంధతి అధ్యాపకులు, పరిశోధకులు పాల్గొని బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ బ్లాక్ అధ్యాపకులు విద్యార్థులు, సిబ్బంది, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన డాక్టర్ల బృందం

**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో శనివారం నేషనల్ హెల్త్ మిషన్ తరుపున అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా నుండి డాక్టర్లు సుబోద్, రామలక్ష్మి 10 మందితో కూడిన బృందం సందర్శించారు. ఆసుపత్రి సూపరిండెంట్ డా, శివరాం ఆధ్వర్యంలో వారు ఆస్పత్రిలోని అన్ని విభాగాలు తిరిగి అక్కడ అందుతున్న సేవలను, రికార్డులను పరిశీలించారు. ఇండియన్ పబ్లిక్‌హెల్త్ స్టాండర్డ్స్ ప్రకారము సేవలు అందుతున్నాయా లేవా ఒకవేళ ఉంటే వాటిని ఏ విధంగా పూర్తి చేయవచ్చు అనే విషయాలను చెక్ లిస్టులో రాసుకోవడం జరిగింది. 108, 102 అంబులెన్స్‌ను క్షుణ్ణంగా పరిశీలించి అన్ని పరికరాలు ఉన్నాయా లేవా తెలుసు కున్నారు, అత్యవసర కేసులను గత మూడు నెలలుగా ఎన్ని షిఫ్ట్ ఎక్కడెక్కడికి చేశారని వారిని అడిగి తెలుసుకోవడం జరిగింది. ఆస్పత్రిలో అన్ని విభాగాల లో రోగులకు సేవలు, సూచనలు, సలహాలకు సంబంధించిన బోర్డులు చాలా బాగున్నాయని ప్రశంసించారు. సిబ్బంది కొరత ఏమన్నా ఉంటే పై అధికారుల దృష్టికి తీసుకెళ్తామని భరోసా ఇచ్చారు.వారి వెంట వైద్యులు యశోద, శివ, పాండురంగ, స్వప్న, శిరీష, షకీల్, నర్సింగ్ సూపర్డెంట్ శిరోమణి, ఫార్మసిస్ట్ మైకేల్ మనోహర్, సీనియర్ నర్సింగ్ ఆఫీసర్స్ సునీత, జాయ్ మెర్సి, బాలమణి, అనిత, పారామెడికల్ సిబ్బంది రహీమ్, రఘు, శ్రీకాంత్, వెంకటస్వామి ,రాహుల్,శానిటేషన్ సిబ్బంది ఉన్నారు.

## కొనసాగుతున్న శరన్నవరాత్రి ఉత్సవాలు



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు కొనసాగుతున్నాయి. మండల పరిధిలోని పర్వతాపూర్ మైసమ్మ దేవత శనివారం శ్రీ లలితాదేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారిని ఆలయ పాలకమండలి సభ్యులు,సిబ్బంది శ్రీ లలితా దేవి అవతారంలో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి,ఈవో నరసింహులు, ఆలయ సిబ్బంది రికార్డ్ అసిస్టెంట్ గోపాల్, మల్లేష్, రమేష్, అనసూయమ్మ, అంజి, వెంకటయ్య, భారతమ్మ, జంగమ్మ, భీమయ్య, శ్రీకాంత్ శర్మ,భార్గవ్ శర్మ పాల్గొన్నారు.

## అంబాత్రయ క్షేత్రంలో కాత్యాయనీ అమ్మవారి దివ్య దర్శనం



**ఊట్కూర్ మేజర్ న్యూస్ :** ఊట్కూర్ మండల పరిధిలోని బిజ్వార్ గ్రామంలో వెలసిన అంబాత్రయ క్షేత్రంలో మహాకాళి, మహాలక్ష్మి, మహా సరస్వతి ముగ్గురమ్మల దర్శనం చేసుకుంటే జన్మ సుకృతమవుతుందని క్షేత్రం వ్యవస్థాపకులు శ్రీశ్రీశ్రీ ఆదిత్య పరాశ్రీ స్వామి తెలిపారు. శనివారం దేవి శరన్నవరాత్రి ఆరవ రోజు సందర్భంగా అమ్మవారు కాత్యాయనీ దేవిగా భక్తులకు దివ్య దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా శత చండి హెూమం, లక్ష గందర్చన, 108 దేవి అష్టోత్తర శతనామ మంత్రాలతో అభిషేకాలు నిర్వహించారు. 108 రకాల హారతులు అద్భుతంగా సాగి భక్తులను ఆకట్టుకున్నాయి. అమ్మవారిని దేవాలయం చుట్టూ ప్రదర్శించగా, దర్శించుకోవడానికి తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాల నుంచి వేలాది భక్తులు తరలివచ్చారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

## అమ్మవారిని దర్శించుకున్న అదనపు కలెక్టర్



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి దేవాలయంలో 37వ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలకు నాగర్ కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ అమరేందర్ దంపతులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు, అనంతరం దేవాలయ ట్రస్టు చైర్మన్ జూలూరు రమేష్ బాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షులు గందెరవి, ఉత్సవ కమిటీ సభ్యులు అదనపు కలెక్టర్ దంపతులను శాలువాతో ఘనంగా సత్కరించారు, ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు, భక్తులు, మహిళలు తదితరులు ఉన్నారు.

## అండర్ 17 ఉషులో తులసీ రాంకు బంగారుపథకం



**మహబూబ్‌నగర్ క్రీడలు మేజర్‌న్యూస్:** అక్టోబర్ 26 నుండి 28 వరకు మహమూదాబాద్ లో జరిగిన స్టేట్ లెవెల్ సెలక్షన్ కం టోర్నమెంట్‌లో భాగంగా మహబూబ్నగర్ ఉమ్మడి జిల్లా బాల బాలికలు బాలుర విభాగంలో తులసి రామ్ గోల్డ్ మెడల్ సాధించదని ఎస్‌జిఎఫ్ కార్యదర్శి డా శారదా భాయ్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా నేషనల్ సెలెక్షన్‌కు కూడా ఎంపికయ్యారని అన్నారు. జగన్ సిల్వర్ మెడల్ మరియు ఆంజనేయులు పల్లవి మూడవ స్థానంలో బ్రాంజ్ మెడల్ సాధించందం పట్ల హర్షం వ్యక్తపరిచారు.

# పర్యాటక అభివృద్ధికి ప్రాధాన్యం

**- రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్**

**- జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలు**

**- వకృత్వం, వ్యాసరచన, పెయింటింగ్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థినీ, విద్యార్థులకు సర్టిఫికెట్‌లు, మెమోంటోలు ప్రదానం**







**మహబూబ్ నగర్,మేజర్ న్యూస్:** పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యం  నిస్తోందని రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ అన్నారు. శనివారం ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలో నిర్వహించిన ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో అనేక దర్శనీయ స్థలాలు,పర్యాటక ప్రదేశాలు ఉన్నాయని,ప్రత్యేకించి నల్లమల అటవీ ప్రాంతం, జూరాల ప్రాజెక్టు ,పిల్లలమర్రి, సోమశిల, కోయిల్ సాగర్, సరళసాగర్, జోగులాంబ శక్తిపీఠం, కురుమూర్తి, మన్యంకొండ వంటి అనేక ప్రసిద్ధ దేవాలయాలు,సందర్శించే స్థలాలు ఉన్నాయనిటీ తెలిపారు. అలాగే సంస్థానాధీశులు కట్టించిన అనేకోటలు జిల్లాలోఉన్నాయని, ప్రకృతి రమణీయ స్థలాలు, వ్యూ పాయింట్స్ సైతం అనేక ఉన్నాయని తెలిపారు..నిత్య జీవితం లో బిజీ జీవితం నుండి ఆహ్లాదం కొరకు %శ్రీ%పర్యాటక ప్రాంతాల ను సందర్శిస్తారని అన్నారు పర్యాటక  ప్రదేశాల ద్వారా ప్రాచీన చరిత్ర, వారసత్వ సంపద,సంస్కృతి భావి తరాలకు తెలుస్తుందనిఅన్నారు. పర్యాటక ప్రదేశాలలో స్వచ్ఛత, పరిశుభ్రత పట్ల అవగాహన కల్పించాలని, పర్యాటక ప్రాంతాలు స్వచ్ఛంగా, పరిశుభ్రంగా ఉంటేనే ఎక్కువ మంది వస్తారని తెలిపారు. జిల్లా పర్యాటకశాఖ అధికారిపి.శ్రీనివాస్ సమావేశానికి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జిల్లా పర్యాటక అధికారి పి.శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 27న ప్రపంచ పర్యాటకదినోత్సవంప్రపంచ వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర పర్యాటక శాఖ,జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలో పర్యాటక దినోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బతుకమ్మ ఉత్సవాలలో భాగంగా పర్యాటక కేంద్రం పిల్లలమర్రిలో ఈనెల22న బతుమ్మనిర్వహించినట్లు తెలిపారు. పర్యాటక ప్రాంతాలు ప్రభుత్వ ఆర్థిక అభివృద్ధిలో కీలక పాత్ర వహిస్తాయి అన్నారు. పిల్లల మర్రి పర్యాటక ప్రాంతం, మయూరి ఎకో పార్క్ అభివృద్ధికి,కోయిల్ సాగర్‌లో పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారిని కౌసర్ జహాన్, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని జరీనా బేగం,జిల్లా పౌర సరఫరాల అధికారి గంప శ్రీనివాస్, పౌర సరఫరాల సంస్థ డి.ఎం. రవి నాయక్,జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కె.జనార్ధన్, డి.ఆర్.డి.ఏ అదనపు పి.డి.శారద, టి.ఎన్.జి.ఓ అధ్యక్షులు రాజీవ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. బాలకేంద్రం విద్యార్థినిలు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను ఆకట్టుకున్నాయి .టి.ఎస్.ఎస్ కళాకారులు మహబూబ్నగర్ పర్యాటకం పాటలు పాడారు. ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఉపన్యాస, వ్యాసరచన, చిత్రలేఖన పోటీల్లో గెలుపొందిన వివిధ పాఠశాలలకు, కళాశాలలకు, సన్నిధి అనాథ శరణాలయం (రెడ్‌క్రాస్) విద్యార్థులకు చెందిన విద్యార్థులకు  సర్టిఫికెట్లను,మెమెంటో లను ప్రధానం చేశారు.

# బీసీ రిజర్వేషన్లు దేశ చరిత్రలో తలమానికం

**- రిజర్వేషన్లను అడ్డుకుంటే బీజేపీ, బిఆర్‌ఎస్‌కు ప్రజలు గుణపాఠం చెబుతారు**

**- ఎంఎల్‌ఏ తూడి మేఘారెడ్డి**



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర చరిత్రలోనే కాకుండా దేశ చరిత్రలోనూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం ఒక విశిష్ట ఘట్టంగా నిలుస్తుందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి వ్యాఖ్యానించారు. శనివారం వనపర్తిలోని తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం.9 అభినందనీయమని అన్నారు. ఈ నిర్ణయంతో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. బీసీలకు అతి పెద్ద జనాభా ఉన్న రాష్ట్రంగా తెలంగాణ కొనసాగుతుండగా, వారిని రాజకీయంగా ప్రతినిధ్యం కల్పించడంలో కాంగ్రెస్ పార్టీ ముందున్నదని చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల ముందు రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రలో ప్రజల సమస్యలు తెలుసుకొని, బీసీల రిజర్వేషన్ల అంశంపై ఇచ్చిన హామీని నెరవేర్చేలా కాంగ్రెస్ ప్రభుత్వం జీవన్మూల్యంతో పని చేస్తోందని తెలిపారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ పార్టీ, రాష్ట్రంలో బి ఆర్‌ఎస్ పార్టీలు బీసీ బిల్లుకు మద్దతు ఇవ్వకుండా అడ్డుపడుతున్నట్లు మండిపడ్డారు. “తెలంగాణ నుంచి గెలిచిన 8 బీజేపీ ఎంపీలు బీసీలకు పట్ల చిత్తశుద్ధిని చూపడం లేదని, వారు ఢిల్లీలో ఐ డ్రామా చేస్తున్నారు” అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. “దేశంలో తమిళనాడు మినహా ఏ రాష్ట్రం ఇంత పెద్ద రిజర్వేషన్ తీసుకురాలేదు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను గౌరవించే విధంగా వ్యవహరిస్తోంది. ఈ నిర్ణయాన్ని చూసి బీజేపీ పాలిత రాష్ట్రాలు కూడా బుద్ధి నేర్చుకోవాలి” అని సూచించారు. బీసీ రిజర్వేషన్ల బిల్లును అడ్డుకోవడానికి కోర్టుల పైనే ఆశ్రయిస్తున్న బిఆర్‌ఎస్, బీజేపీ నాయకులను ప్రజలు గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. బీసీ వ్యతిరేక శక్తులను ఎదుర్కొనడానికి అన్ని బీసీ కుల సంఘాలు ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. “తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలంటే కాంగ్రెస్ పార్టీనే మార్గం. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించడమే ప్రజల కర్తవ్యమవుతుందని” అన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎల్ సతీష్, బీసీ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు యుగేందర్ గౌడ్, పెబ్బేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, జిల్లా యువ కాంగ్రెస్ అధ్యక్షుడు వాకిటి ఆదిత్య, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రవి కిరణ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బి. కృష్ణ, మాజీ కౌన్సిలర్లు, ఇతర మండల నాయకులు పాల్గొన్నారు.

## కొండా లక్ష్మణ్ ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర ఉద్యాన రంగ అభివృద్ధికి పాటుపడదాం

**- మోజెర్ల ఉద్యాన కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పిడిగం సైదయ్య**

**పెద్దమందడి మేజర్ న్యూస్ :** శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం విద్యార్థులందరికీ స్ఫూర్తిదాయకమని,  ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని తెలంగాణ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ కీలక పాత్ర పోషించాలని మోజర్ల  ఉద్యాన కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్  పిడిగం సైదయ్య అన్నారు.  కొండా లక్ష్మణ్ బాపూజీ 110 జన్మదిన వేడుకల  సందర్భంగా  ఆయన ఉద్యాన కళాశాల ప్రాంగణంలోని  శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఉద్యాన  విశ్వవిద్యాలయానికి కొండా లక్ష్మణ్ బాపూజీ నామకరణం చేయడం ఎంతో ఆనందంగా ఉంది అని డాక్టర్ పిడిగం సైదయ్య  అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆర్ పూర్ణిమ మిశ్రా, అసోసియేట్ ప్రొఫెసర్, డాక్టర్ షహనాష్, అసోసియేట్ ప్రొఫెసర్, డాక్టర్ పి. గౌతమి, అసిస్టెంట్ ప్రొఫెసర్, డాక్టర్ జి.విద్య, అసిస్టెంట్ ప్రొఫెసర్, మిస్టర్ కె. భాస్కర్,  అసిస్టెంట్ ప్రొఫెసర్ బోధనేతర సిబ్బంది  జి నరేందర్, జూనియర్ అసిస్టెంట్,  అబ్రహాం జూనియర్ అసిస్టెంట్, ఫిజికల్ డైరెక్టర్ మహేష్ మరియు విద్యార్థి విద్యార్థినిలు పాల్గొన్నారు.

## ఐదవ శక్తి పీఠం అలంపూర్ జోగులాంబ అమ్మవారిని దర్శించుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సతీమణి



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఐదవ శక్తి పీఠం అలంపూర్ శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సతీమణి గీత,కూతురు నైమిశా,అల్లుడు సత్యనారాయణ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అష్టాదశ శక్తి పీఠాల్లో ఐదవ శక్తిపీఠం తెలంగాణ రాష్ట్రంలో ఏకైక శక్తిపీఠం జోగులాంబ గద్వాల జిల్లాలోని శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యులైన భార్య గీత,కూతురు నైమిశా, అల్లుడు సత్యనారాయణ రెడ్డిలకు ఆలయ అధికారులు, పూజారులు సాదర స్వాగతం పలికారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులు మొదటగా బాల బ్రహ్మేశ్వర స్వామి వారి ఆలయంలో గణపతి పూజ స్వామివారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జోగులాంబ అమ్మవారి ఆలయంలో అమ్మవారికి కుంకుమార్చన నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. దర్శనానంతరం ఆలయ పూజారులు వారికి ఆలయ విశిష్టత వివరించి తీర్థ ప్రసాదాలు అందజేసి వేద మంత్రాలతో ఆశీర్వచనం ఇచ్చి అమ్మవారి పట్టు వస్త్రాలతో పాటు జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి జ్ఞాపికను బహుకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ,మాజీ జెడ్పిటిసి సరితా తిరుపతయ్య, గద్వాల్ సంస్థాన వారసుడు కృష్ణ రాంభూపాల్,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు,అలంపూర్ మార్కెట్ యార్డు చైర్మన్ దొడప్ప,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## యువత రాజకీయాల్లోకి రావాలి : తెలంగాణ ఉద్యమకారుడు రామలింగం



**మక్తల్ మేజర్ న్యూస్ :** రేపటి లోకల్ బాడీ ఎలక్షన్లో చదువుకున్న ప్రతి యువత పోటీచేసి గ్రామాల అభివృద్ధికి తోడుబాటు కావాలని తెలంగాణ ఉద్యమకారుడు రామలింగం అన్నారు. స్థానిక ఎన్నికల్లో ప్రతి గ్రామంలో ఉన్న చదువుకున్న యువకులు గ్రామానికి వచ్చే నిధులు విధులు ఇతర వ్యవహారాల్లో గ్రామ ప్రజలకు ప్రభుత్వానికి వారధిలా ఉండాలని ఆకాంక్షించారు ఎప్పుడు పుస్తకాలు పట్టుకొని ఉద్యోగాల కోసం ఆలోచన చేసి ప్రతి యువకుడు కూడా ఆలోచించాలి అని ఉద్యోగమే జీవితం కాదు ఉద్యోగమే ఊపిరి కాదు ఐదు సంవత్సరాలు ఒకసారి వచ్చే ఎన్నికల్లో కూడా పోటీ చేసి తమ సత్తా చాటాలని వారు పిలుపునిచ్చారు.రిజర్వేషన్ల ఆధారంగా స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతాయి కాబట్టి చదువుకున్న ప్రతి ఒక్కరు పోటీచేసి రాజకీయ నిరుద్యోగం పూర్తిగా చదువుకున్న వారి చేతుల్లోకి వస్తే గ్రామాలు బాగుపడతాయని వారు ఆశాభావం వ్యక్తం చేశారు ఉమ్మడి నారాయణపేట జిల్లాలో వెనకబడిన ప్రాంతం ఈ ప్రాంతం నుంచి ఇప్పటికీ చదువు లేనటువంటి వ్యక్తుల ఆధిపత్యం నడుస్తా ఉంది అని అలాంటి అధిపత్యానికి చెక్ పెట్టాలంటే డిగ్రీలు పీజీలు చదివిన ప్రతి ఒక్కరు ఆలోచించాల్సిన సమయం వచ్చింది అని రామలింగం అన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి మృతి కేసు నమోదు

**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని తాడిపర్తి గ్రామ సమీపంలో రాత్రి రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ ఎటవలి రవి (27) మృతి చెందగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు వివరాలు ఇలా ఉన్నాయి బిజినపల్లి మండలం నంది వడ్డేమాన్ గ్రామానికి చెందిన ఎటవలి రవి భార్యా పిల్లలతో వనపర్తి జిల్లా కేంద్రంలో మేస్త్రీ పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తూ ఉండేవాడు అయితే గత మూడు రోజుల క్రితం తన తండ్రి ఎడవల్లి కాశీ న్న మృతి చెందడంతో ఆ కార్యక్రమం ముగించుకొని తిరిగి వనపర్తికి యాక్టివా బైక్ తో వెళుచుండగా అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న చెట్టుకు ఢీకొట్టడంతో తలకు ఎడమ కాలికి బలమైన గాయాలు అయ్యాయి అతని వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా డాక్టర్లు పరీక్షించి మృతి చెందినట్లు తెలిపారు భార్య జ్యోతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం అనంతరం మృతుని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఎస్సై తెలిపారు.

## కొండ లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధన కొరకు ప్రతి పౌరుడు కృషి చేయాలి.

**- ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డి, ఎమ్మెల్యే మెగా రెడ్డి.**



**వనపర్తి, మేజర్ న్యూస్:** కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాల సాధన కోసం తెలంగాణలోని ప్రతి పౌరుడు కృషి చేయాలని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల చిన్నారెడ్డి, వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతి వేడుకలను శనివారం ఉదయం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ఆవరణలో జిల్లా బి.సి. సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభితో పాటు రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల చిన్నారెడ్డి, వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి హాజరై కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సాధన కొరకు పోరాటం చేసిన మహనీయులను తెలంగాణ సమాజం ఎల్లప్పుడూ స్మరించుకుంటూ, వారు చూపిన అడుగుజాడల్లో నడుస్తుంది అన్నారు. మహనీయుల జయంతి, వర్ధంతి వేడుకలను ప్రభుత్వ పరంగా నిర్వహిస్తుందని తెలిపారు. మహనీయుల ఆశయ సాధన కొరకు రాబోయే రోజుల్లో మరింత కృషి చేస్తామని ఇందులో ప్రజలు తమవంతు సహకారం అందించాలని కోరారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉద్యమకారుడు అనే పదానికి నిలువెత్తు నిర్వచనం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు. స్వాతంత్ర్య ఉద్యమం నుండి మొదలుకొని మలిదశ తెలంగాణ ఉద్యమం వరకు.. పలు ప్రజా పోరాటాల్లో పాల్గొన్న ధీర చరిత్ర కొండా లక్ష్మణ్ బాపూజీది అన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటు కోసం పరితపించిన ప్రముఖుల్లో కొండా లక్ష్మణ్ బాపూజీ ఒకరని, ఆయన జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమని, ఆయన ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్య నాయక్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, ప్రజాప్రతినిధులు రాజేంద్రప్రసాద్, బీసి. సంక్షేమ శాఖాధికారి ముజాహిద్దీన్, జిల్లా అధికారులు, పద్మశాలి సంఘం నాయకులు, సామాజికవేత్త రాజారాం ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## విదేశీ పత్తి మీద దిగుమతి సుంకాన్ని ఎత్తి వేత నిర్ణయాన్ని కేంద్రం వెనక్కి తీసుకోవాలి

**- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి : గోపాల్**



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** దామరగిద్ద మండల కేంద్రంలో సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఈ నెల 30న జరుగు జిల్లా సదస్సును జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రాలు విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్,పి వై ఎల్ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్నా బిజెపి ప్రభుత్వం రైతాంగానికి పండించిన పంటలకు లాభసాటి గిట్టుబాటు ధర కల్పిస్తామని ఒక వైపు చెబుతూనే మరోవైపు రైతు వ్యతిరేక విధానాలను లాభిస్తూ దేశియంగా పండినటువంటి పత్తి పంటకు గిట్టుబాటు ధర రాకుండా విదేశీ పత్తి దిగుమతి చేసుకునే పత్తికి 11 శాతం సుంకాన్ని ఎత్తివేయడం అంటే ఈ దేశ రైతాంగాన్ని నడ్డి విరచడమే అని అన్నారు.కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధరలు అమలు కావడం లేదన్నారు. దేశవ్యాప్తంగా 60 లక్షల కుటుంబాలకు పైగా పత్తి పంటను సాగు చేస్తున్న వారికి సరైన ప్రోత్సాహకాలు పెట్టుబడి పై సబ్సిడీలు ఇచ్చి ఆదుకోవాలి కానీ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దీనికి భిన్నంగా వ్యవహరిస్తుందన్నారు.భారత అమెరికా పరస్పర ఒప్పందంలో భాగంగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ అమెరికా ఒత్తిడికి తలోగ్గి పత్తిపై ఉన్న 11 శాతం దిగుమతి సు%శీ%ఖాన్ని రద్దు చేయడం ఈ దేశ రైతులకు నష్టదాయకమన్నారు. స్వామినాథన్ సిఫారసుల ప్రకారం కనీసం మద్దత్తు ధరల చట్టం చేయాలని అన్నారు.కేంద్ర ప్రభుత్వం ఆలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా దేశ ప్రజానీకం రైతాంగం కార్మికులు ఉద్యమించాలన్నారు.దీనిలో భాగంగానే ఈ నెల 30 తారీఖు నాడు నారాయణపేట జిల్లా కేంద్రంలో జరుగు సదస్సుకు మండలం నుంచి అధిక సంఖ్యలో రైతంగం పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.కార్యక్రమం లో అంజిలయ్య గౌడ్,శివకుమార్,తాయప్ప, సాయికుమార్,నర్సిహ్మ,లాలప్ప, ఉషాప్ప తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ సిడిపిఓ దమయంతి



**లింగాల మేజర్ న్యూస్:** తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ సంబురాలు అని ఐసిడిఎస్ సిడిపిఓ దమయంతి అన్నారు.తీరొక్క పూలతో ప్రకృతిని దైవంగా భావించి ఆడబిడ్డలు జరుపుకునే పండుగైన బతుకమ్మ సంబరాలను ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, మహిళలు లింగాల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో శనివారం ఘనంగా జరుపుకున్నారు. మహిళలు రంగురంగు పూలతో బతుకమ్మలను పేర్చి గౌరమ్మ ను అలంకరించారు.ఏడాదికి ఒక్కసారి వచ్చే ఈ పూల జాతరకు మహిళలు పెద్దఎత్తున వచ్చి పాల్గొని ఆడి, పాడారు.ఆద్యంతం వైభవంగా జరిగిన ఈ బతుకమ్మ సంబరాలు చూపరులకు ఆకట్టుకున్నాయి. బతుకమ్మ చుట్టూ తిరుగుతూ చప్పట్లు చరుస్తూ మహిళల కొలాటాలతో బతుకమ్మ పాటలతో బతుకమ్మ పాటలతో హోరెత్తించడంతో పండుగ శోభను సంతరించుకుంది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ పేరు చెప్పగానే బతుకమ్మ పండుగ గుర్తుకు వస్తోందన్నారు. ప్రకృతిలో మమేకమయ్యే బతుకమ్మ పండుగని, తెలంగాణ ఆడపడుచులు ఆనాదిగా వస్తున్న సంప్రదాయల ప్రకారం భక్తిశ్రద్ధలతో జరుపుకుంటు వస్తున్నారని తెలిపారు. ప్రకృతిని ఆరాధిస్తూ పూలను పూజించే సంస్కృతి తెలంగాణలో మాత్రమే ఉందన్నారు. ప్రపంచంలో పూలను పూజించే అరుదైన పూలపండుగ బతుకమ్మ తెలంగాణ ఆస్తిత్వనికి నిదర్శనంగా నిలిచిందాన్నారు.ఈ కార్యక్రమంలో ఐసిడియస్ సూపర్ వైజర్లు గిరిజ, సునీత, పోషణ అభియాన్ కో ఆర్డినేటర్ పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు బెస్మెంట్, చెత్ లెవెల్ పూర్తి చేసిన పేదలకు కూడా ఇందిరమ్మ బిల్లులు ఇవ్వాలని గ్రామస్థుల విజ్ఞప్తి



**ఊట్కూర్ మేజర్ న్యూస్ :** ఇందిరమ్మ ఇళ్ల బిల్లులు మంజూరు ఆలస్యం కావడంతో పేద కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయి. ఇళ్లు మంజూరయ్యే వరకు ఎదురుచూడలేక చాలా మంది అప్పులు చేసి ముందస్తుగా బేస్‌మెంట్, చెత్ లెవెల్ పూర్తి చేసుకొని రేకులు వేసుకున్నారు. ఇలాంటి వారికి కూడా ఇందిరమ్మ బిల్లులు ఇవ్వాలని సామాజిక కార్యకర్త హెచ్. నర్సింహాతో పాటు గ్రామస్తులు కుర్మప్ప, ఓంకార్, సప్పటి నర్సిములు, కిష్టప్ప, తమ్మప్ప, చిన్న బాలకిష్టయ్య విజ్ఞప్తి చేశారు. చాలా మంది చెత్ లెవెల్ వరకు పూర్తి చేసుకొని డబ్బులు లేక రేకులు వేసుకొని ఉండిపోవడం వల్ల ఇళ్లు అసంపూర్తిగా ఉన్నాయని, మళ్లీ కూల్చి కట్టుకోవడం సాధ్యం కాదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అప్పుల బారిన పడకుండా ప్రభుత్వం మానవతా దృక్పథంతో ముందస్తుగా పనులు పూర్తి చేసిన ఇళ్లను కూడా పరిశీలించి ఇందిరమ్మ బిల్లులు మంజూరు చేయాలని కోరారు.

## పుట్ట ఆంజనేయులు కుటుంబాన్ని పరామర్శించిన జిల్లెల చిన్నారెడ్డి



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** వనపర్తి పట్టణం 6వ వార్డుకు చెందిన పుట్ట ఆంజనేయులు భార్య పుట్ట వరలక్ష్మి మరణించిన విషయం కాంగ్రెస్ నాయకుల ద్వారా తెలుసుకున్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి గారు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వరలక్ష్మి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచారు. వరలక్ష్మి లేని బాధ నుంచి కోలుకొని ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమం లో టిపిసిసి ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బాబా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాగి వేణు, కోళ్ల వెంకటేష్, నందిమల్ల రాము, గౌనికాడి తిరుపతయ్య, జక్కుల నాగరాజు మేస్త్రి, బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## డీవైఎఫ్ఐ సైకిల్ యాత్ర



**పాలమూరు మేజర్ న్యూస్:** షాహిద్ భగత్ సింగ్ 118వ జయంతి సందర్భంగా డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో శనివారం మహబూబ్ నగర్ నగరం లో ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ నుండి మున్సిపల్ కార్యాలయం వరకు సైకిల్ యాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కన్వీనర్ ప్రశాంత్ మాట్లాడుతూ భగత్ సింగ్ అతి చిన్న వయసులోనే దేశ స్వతంత్రం కోసం పోరాటం చేశారని, నాటి బ్రిటిష్ సామ్రాజ్యవాదులను గడగడ లాడించిన విప్లవ యోధుడు భగత్ సింగ్ అని కొనియాడారు. ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన భగత్ సింగ్ ను నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా యువత నడుం బిగించాలని కోరారు. ఉద్యోగ, ఉపాధి,జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి కోసం ఉద్యమించాలని కోరారు కార్యక్రమంలో జిల్లా కో కన్వీనర్ కారుకొండ భాను ప్రసాద్ , నాయకులు ప్రవీణ్, విజయ్,వంశీ.భాస్కర్ పాల్గొన్నారు.

## ఘనంగా బతుకమ్మ సంబరాలు



**రాజోలి మేజర్ న్యూస్ :** ఈరోజు (శనివారం)రాజోలి మండల కేంద్రంలో కొట్టాల వీధిలో ఉన్నటువంటి మహిళలు బతకమ్మ కార్యక్రమాన్ని 5 నుండి ఘనంగా నిర్వహిస్తుప్రతి రోజూ బతుకమ్మ పూజలు నిర్వహించారు ఈరోజు5వరోజు పూజలు నిర్వహించి బతుకమ్మను తుంగభద్రా నదిలో నిమజ్జనం చేశారు ఈ కార్యక్రమంలో మహిళలు పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తెగిన మట్టి రోడ్డు ఏళ్ల తరబడి జరుగుతున్న బ్రిడ్జి నిర్మాణం పనులు ఈ సమస్య పట్టించుకునే నాధుడే లేడు.!



**కేటి దొడ్డి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పాతపాలెం నీలహళ్లి గ్రామాల మధ్య ఉన్న వాగు బ్రిడ్జి సంవత్సరాలుగా నిర్మాణం జరుగుతూనే వస్తుంది. జిల్లాలో భారీ వర్షాలకు వస్తున్న విషయం తెలిసిందే. అయితే బ్రిడ్జి నిర్మాణం జరుగుతున్నందున ప్రయాణికులు వెళ్లేందుకు బ్రిడ్జి పక్కనే తాత్కాలికంగా మట్టి రోడ్డును ఏర్పాటు చేశారు. అది కాస్త భారీ వర్షాలకు కొట్టుకపోయింది. రెండు గ్రామాలతో పాటు ఇతర గ్రామాలకు ప్రయాణం చేసేందుకు వీలు లేకుండా పోయింది. ఈ సమస్యపై పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన స్పందన కరువైందని ప్రజలు తెలిపారు. కలెక్టర్ ఈ సమస్యపై స్పందించాలని ప్రజలు కోరారు.

## సామాజిక తెలంగాణ స్వాప్నికుడు కొండ లక్ష్మణ్ బాపూజీ



**మదనపురం మేజర్ న్యూస్:** తొలిదశ, మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు కొత్తకోట చౌరస్తాలో బి సి కులాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. కింద లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ కుల సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ గౌనికాడి రాములు యాదవ్ పద్మశాలి సంఘం అధ్యక్షులు మహంకాళి వెంకటేష్, నరసయ్య ,సాంబార్ శీను ,రాము, బాలరాజు , శేఖర్, హెూటల్ కురుమూర్తి, ఆటో రాములు యాదవ్, గాజుల శేఖర్ ,రమేష్ చారి, మరియు పద్మశాలి కుల సంఘ నాయకులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల కారణంగా నీట మునిగిన వరి పంట.





**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపూర్ మండల పరిధిలోని శేరు పల్లి శివారులోని భారీ వర్షాలకు ఎగువన ఉన్న శ్రీరంగ సముద్రం గేటు తెరవడంతో వరి పంట నీట మునిగింది. ఈ సందర్భంగా స్థానిక తహసీల్దార్ మాట్లాడుతూ వరి పంటల పొలాలపై వరద నీరు పారుతుండడంతో నష్ట నివారణ అంచనా వేయలేమని ఆయన తెలిపారు. అదే విధంగా పంట నీట మునిగిన షేర్ పల్లి, జానంపేట, వెంకటాపూర్ రైతులు మండల కేంద్రంలోని వ్యవసాయ అధికారి కార్యాలయంలో దరఖాస్తులు ఇవ్వాలని తాసిల్దార్ రాజు తెలియజేశారు.

## ఎడతెరిపిలేకుండా కురిసిన భారీ వర్షాలకు కూలిన గోడలు



**రాజోలి మేజర్ న్యూస్:** గత రెండురోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు రాజోలి మండలం మాన్ దొడ్డి గ్రామంలో రాత్రి సమయం లో ఉప్పరి పుష్పావతి ఇల్లు ధ్వంసం అయింది గతం లో ఇందిరమ్మ ఇళ్లకు అప్లై చేసిన రాలేదు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అకాల వర్షాల కారణంగా తమకు జరిగిన నష్టానికి ప్రభుత్వం వారు తగిన సహాయం అందించాలని కోరుకున్నారు. మరోవైపు రాజోలి మండల కేంద్రము లొ శ్రీ అడివేశ్వర స్వామీ దేవాలయం ప్రహరీ గోడ బారివర్షానికి కూలిపోయింది.

## నేడు పెంపుడు కుక్కలకు ఉచిత టీకాలు



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** నేడు ప్రపంచ రేబిస్ దినోత్సవం పురస్కరించుకొని,మండల కేంద్రంలోని పశువైద్యశాలలో,మండల పరిధిలోని కొల్లూరు పశు వైద్యశాలలో,పెంపుడు కుక్కలకు ఉచితంగా రేబిస్ వ్యాధిని నివారించడానికి టీకాలు వేస్తామని మండల పశువైద్యాధికారి డాక్టర్.దివ్యభారతి పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల పరిధిలోని ఎవరైనా పెంపుడు కుక్కలను పెంచుకున్నట్లయితే,ఆ కుక్కలకు రేబిస్ వ్యాధి సోకకుండా నేడు ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు టీకాలు ఇస్తామని,ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియం చేసుకోవాలని ఆమె అన్నారు.

## బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మికి ఘన సన్మానం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి లక్ష్మీ శ్యామ్ సుందర్ గౌడ్ ను ఆమె నివాసంలో శనివారం నారాయణపేట మండల నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీ నేతృత్వంలో జిల్లాలో బిజెపి మరింత పటిష్టం కావాలని ఆకాంక్షించారు.లక్ష్మీ శ్యామ్ సుందర్ గౌడ్ మాట్లాడుతూ పార్టీ అభ్యున్నతికి అందరి సహకారంతో ముందుకె లతానని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు లప్పఅశోక్ ,సాయిబన్న, వై.నారాయణరెడ్డి, శివప్ప,వెంకట లక్ష్మీ శ్యామ్ సుందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మట్టిమిద్దె పైకప్పు కూలి బాలుడు మృతి



**మక్తల్ మేజర్ న్యూస్ :** మట్టి మిద్దె పై కప్పు కూలి పదేళ్ల బాలుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని అనుగొండ గ్రామంలో చోటు చేసుకుంది. ఆ గ్రామానికి చెందిన సురేష్ జమునల కుమారుడు ఆదిత్య 11 సంవత్సరాలు ఇంటి పక్కనే ఉన్న పాడుబడిన మట్టి మిద్దెల్లోకి వెళ్లి ఆడుకుంటుండగా ఉన్నట్టుండి గోడ కూలి మిద్దె కూలిపోవడంతో బాలుడు పై పడి గాయాల పాలయ్యాడు. వెంటనే కుటుంబ సభ్యులు బాలుడిని మక్తల్ ఆస్పత్రికి తీసుకువస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. అప్పటివరకు ఆడుకుంటూ ఉన్న బాలుడు ప్రమాదవశాత్తు మిద్దె కూలి మృతి చెందడంతో అనుగొండ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. రెండు మూడు రోజులుగా కురుస్తున్నవర్షాలకు తడిసి ముద్దైన మట్టి మిద్దె కూలిందని స్థానికులు చెబుతున్నారు.

## ఆరో రోజు శాకాంబరీగా అమ్మవారి దర్శనం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** శక్తి పీఠం నారా యణపేట ఆధ్వర్యంలో శ్రీ దేవి శరన్నవరాత్రి బ్రహ్మోత్స వాలు వైభవంగా జరుగుతున్నాయి.శనివారం శ్రీ మహాలక్ష్మీ అమ్మవారు 6వ రోజు శ్రీ శాకంభారీ దేవిగా దర్శనమిచ్చారు.పూజా కార్య క్రమంలో ప్రముఖ తెలుగు సీరియల్ నటి కుమారి పూజిత రెడ్డి టీచర్ పావని ప్యారసాని నవీన్ కుమార్ దంపతులు పాల్గొన్నారు. శ్రీ శాకంభారీ దేవికి అష్టోత్తర శతనామాలతో పూజించారు. పూజా క్రతువులు శక్తి పీఠం ట్రస్ట్ సభ్యులు %ు% ప్రముఖ కృష్ణ యజుర్వేద స్మార్త పండి తులైన బ్రహ్మశ్రీ ఉట్కూర్ విభావసు పురోహిత్ అగ్ని హెూత్రి మార్గదర్శనములో జరిగాయి.అనంతరం అన్న దాన కార్యక్రమం నిర్వహించారు.

సూర్య
www.suryaa.com
ఆదివారం
28 సెప్టెంబర్ 2025

## భారీ వర్షాల నేపథ్యంలో పట్టణ ప్రజలు జాగ్రత్తలు వహించాలి కొత్తకోట మున్సిపల్ కమిషనర్ ఏ. సైదయ్య



**కొత్తకోట రూరల్ మేజర్ న్యూస్:** వనపర్తి జిల్లా కొత్తకోట పట్టణ కేంద్రంలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో కొత్తకోట మున్సిపల్ కమిషనర్ ఏ. సైదయ్య వివిధ వార్డులలో శిథిలావస్థలో ఉన్న ఇండ్లను సందర్శిచడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం నగరంలో కురుస్తున్న భారీ వర్షాలు, తుపానుల పరిస్థితుల కారణంగా శిథిలావస్థలో ఉన్న గృహాలు మరియు భవనాలు తీవ్రమైన ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉందని వర్షపు నీరు గోడలు పైకప్పు పునాదుల్లోకి చొరబడి నిర్మాణ బలహీనతను మరింత పెంచుతుందని దీనివలన గోడలు కూలిపోవడం పైకప్పులు పడిపోవడం లేదా మొత్తం భవనం కూలిపోవడం వంటి ప్రమాదాలు సంభవించవచ్చు అని తెలిపారు. అందువల్ల శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో నివసిస్తున్న పౌరులు తక్షణమే రక్షిత ప్రదేశాలకు లేదా తాత్కాలిక పునరవాస కేంద్రాలకు తరలిపోవాలని ప్రజలు ఇటువంటి భవనాల సమీపంలో నిలబడకూడదు లేదా ఆ ప్రదేశాల గుండా వెళ్లకూడదని కోరారు. ఎవరైనా తమ ఇండ్లలో గోడలు పైకప్పుల్లో పగుళ్లు లేదా ఇతర నిర్మాణం మార్పులు గమనించిన వెంటనే మున్సిపల్ అధికారులకు తెలియపరచాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో మున్సిపల్ కార్యాలయం ప్రమాదకర భవనాలను కూల్చివేసే చర్యలు తీసుకుంటుందని తెలిపారు. మా ప్రధాన లక్ష్యం మున్సిపల్ అధికారులు, పరిశుద్ధ కార్మికులు అందరూ అందుబాటులో ఉంటూ ప్రజల ప్రాణాలను కాపాడడం మరియు ఎలాంటి ప్రమాదాలనైన ముందుగానే నివారించడం జరుగుతుందన్నారు. కావున ఇట్టి కొత్తకోట పట్టణ ప్రజలు అందరూ సహకరించి జాగ్రత్తలు పాటించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

## సావిత్రి బాయి పూలే కళాశాలలో బతుకమ్మ వేడుకలు.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని సావిత్రిబాయి పూలే ఒకేషనల్ జూనియర్ కళాశాలలో శనివారం బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బంతిపూలు, తంగేడి పూలతో విద్యార్థులు బతుకమ్మను పేర్చి అధ్యాపక బృందంతో కలిసి బతుకమ్మ సంబరాలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో కళాశాల నిర్వాహకులు మేకల రాజేందర్, అధ్యాపక బృందం, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## శ్రీదేవి శరణ నవరాత్రులు ఉత్సవాలు ఆరవ రోజు శ్రీ మహా చండి దేవి స్వరూపం



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** రాంరెడ్డిపల్లి గ్రామంలో అత్యంత భక్తి శ్రద్ధలతో దుర్గా మాత ఉత్సవ కమిటీ సమక్షంలో శ్రీ దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఆరవ రోజు అమ్మవారి రూపం అయిన శ్రీ మహా చండీ దేవి స్వరూపం లో పూజలు నిర్వహించారు. శనివారముజి రాంరెడ్డిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ ఆవుల తిరుపతమ్మ చిన్నఅంజయ్య దంపతులు చండీ దేవి రూపంలో ఉన్న అమ్మవారికి పూజా కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమాన్ని ఆలయ పురోహితులు విరివింటి శ్రీకాంత్ శర్మ గారి సమక్షంలో ఘనంగా నిర్వహించారు.

## ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 110 జయంతి.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని పద్మశాలి సంఘం భవనంలో శనివారం ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాలమూరు బ్లడ్ బ్యాంక్ వారి సహకారంతో రక్తదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మేకల రాజేందర్ మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ ఆయన చేసిన సేవలను కొనియాడారు. స్వచ్ఛందంగా 25 మంది రక్తదానం చేశారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ యడ్మ సత్యం, మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, శ్రీకాంత్ రెడ్డి, నాగుల వెంకటేశ్వర్లు, చంద్రకాంత్ రెడ్డి, నాని, శ్రీకాంత్, రాహుల్, నామని ముత్యాలు, గంజి ప్రసాద్, మాకం రమేష్, బావండ్ల శ్రీను, మస్న సత్యం, మేకల వెంకటేశం, మేకల శ్రీనివాస్, క్యామ మల్లేష్ , మధు, అమరేందర్, నరసింహ , మహేష్, హరీష్ బీసీ సబ్ ప్లాన్ నాయకులు గోపాల్, రమేష్ చారి, మురళి , నాయకులు శ్రీకాంత్ , బాబీ , గంగాధర్ చారి, చంద్రకాంత్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

### - నివాళులు అర్పించిన ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి,జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం మహబూబ్ నగర్ నగరం లోని పద్మావతి కాలనీ గ్రీన్ బెల్ట్ లో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలకు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి గారితో కలిసి ముఖ్య అతిథిగా హాజరై బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీజీ సిద్ధాంతాలకు ఆకర్షితుడై రాజకీయాలలోకి వచ్చిన బాపూజీ, తెలంగాణ రాష్ట్రం కొరకు తనమంత్రి పదవికి రాజీనామా చేశారని, ఎందరు ముఖ్యమంత్రులు వచ్చి మంత్రి పదవి ఇస్తామని చెప్పినా ఆయన సున్నితంగా తిరస్కరించారని ఆయన గుర్తు చేశారు. ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ మూడుతరాల పాటు, తెలంగాణ ప్రజల హక్కుల కోసం, సామాజిక న్యాయం కోసం జీవితాంతం కృషి చేశారన్నారు. ఆయన చూపించిన మార్గం ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం బాపూజీ ఎనలేని సేవలను చేశారన్నారు. తెలంగాణ ఉద్యమంలో బాపూజీ కీలకపాత్ర పోషించి, సాయుధ పోరాటం నుంచి రాజకీయ పోరాటం వరకు తన త్యాగస్ఫూర్తిని చాటారని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ఆయన చూపిన పట్టుదల, విశ్వాసం, తపన తెలంగాణ ప్రజలకు ఎల్లప్పుడూ ప్రేరణగా నిలుస్తాయని ఆయన పేర్కొన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ సాధనే లక్ష్యంగా సమాజంలోని ప్రతి వర్గానికి స్ఫూర్తిదాయకంగా నిలిచారని, ఆయన చూపిన మార్గం, విలువలు అందరికీ స్ఫూర్తిదాయకం కావాలని కోరారు. బాపూజీ ఆశయాల కోసం, సాధించుకున్న తెలంగాణను అభివృద్ధి పథంలో ముందుకు నడిపించేందుకు, ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. బాపూజీ చరిత్ర భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపైన ఉందని ఆయన అన్నారు. జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం నిరంతరం కృషి చేసిన వ్యక్తి కొండ లక్ష్మణ్ బాపూజీ అన్నారు. స్వతంత్ర సమరయోధుడిగా, తెలంగాణ ఉద్యమ సాధన కోసం ముందుండి పోరాడారని, సమైకాంధ్ర లో తెలంగాణకు అన్యాయం జరిగితే సహించలేక తృణప్రాయంగా తన మంత్రి పదవికి రాజీనామా చేశారని అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ స్ఫూర్తి దాయక జీవితం తర తరాలకు ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొండా లక్ష్మణ్ బాపూజీ పేరున వ్యవసాయ విశ్వవిద్యాలయానికి పేరు పెట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, బిసి సంక్షేమ అధికారులు, శాఖ అధికారి తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతి ప్రజ్వలన చేసి కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** నిజాం నిరంకుశ పాలనను వ్యతిరేకించిన తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి పురస్కరించుకొని శనివారం కలెక్టర్ కార్యాలయ ఆవరణలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, కొండా లక్ష్మణ్ బాపూజీ కొమరంభీం జిల్లా వాంకిడి గ్రామంలో 1915 సెప్టెంబర్ 27న జన్మించాడని, స్వాతంత్రోద్యమంలో, నిరంకుశ నిజాం వ్యతిరేక ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నాడని తెలిపారు. రాజకీయరంగంలో వివిధ పదవులలో ప్రజా శ్రేయస్సుకు ఎనలేని సేవలు అందించారని, తెలంగాణ కోసం 1969లో మంత్రి పదవిని తృణప్రాయంగా వదిలిలేసిన నిబద్ధత కలిగిన రాజకీయవేత్త అని, తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమాలలో తన వంతు పాత్ర పోషించారని తెలిపారు. మహనీయుల జయంతి కార్యక్రమాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని, వారు చూపిన సన్మార్గంలో కొనసాగుతూ రాష్ట్ర అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పిడి శ్రీనివాసరావు, ఆర్ డి ఓ అలివేలు, కలెక్టరేట్ ఏవో భూపాల్ రెడ్డి, బిసి సంక్షేమ శాఖ అధికారి అక్బర్ బాషా, వివిధ శాఖల జిల్లా అధికారులు, బీసీ సంఘం నాయకులు, కలెక్టర్ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాపూజీకి తెలంగాణ రత్న అవార్డు ఇవ్వాలి : మహేష్ గౌడ్



**ఊట్కూర్ మేజర్ న్యూస్ :** బడుగు-బలహీన వర్గాల ఆశాజ్యోతి కొండా లక్ష్మణ్ బాపూజీ అంటూ బిజెపి సీనియర్ నాయకులు మహేష్ గౌడ్ కొనియాడారు. శనివారం మండల పరిధిలోని బిజ్వార్ గ్రామంలో బాపూజీ 110వ జయంతి సందర్భంగా, ఆయన చిత్రపటానికి నాయకులు ఘనంగా పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మహేష్ గౌడ్ మాట్లాడుతూ ు బాపూజీ స్వాతంత్ర సమరయోధుడు, తెలంగాణ ఉద్యమకారుడు. మలిదశ తెలంగాణ ఉద్యమానికి ఇంటిని, ఆస్తులను దానం చేసే మహోన్నత ఆదర్శం స్థాపించారని పేర్కొన్నారు. స్వాతంత్ర పోరాటం, నిజాం నిరంకుశ వ్యతిరేక ఉద్యమం, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఐదు దశాబ్దాలుగా నిరంతరం కృషి చేశారని వెల్లడించారు. 90ఏళ్ల వయసులోనూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. రాష్ట్ర ప్రభుత్వం భారతరత్న తరహాలో తెలంగాణ రత్న అవార్డు ఏర్పాటు చేసి, తొలి అవార్డును బాపూజీకి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బాపూజీ ఆశయాలను యువత ముందుకు తీసుకెళ్లి, అబలహీన వర్గాల హక్కులు సాధించేందుకు పాటుపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సి.అశోక్ కుమార్, పోలీస్ చెన్నారెడ్డి, ఎం.నరేష్, గుడిసిరాజు, బాల్ చందర్, సిఆర్పి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## స్వరాష్ట్ర సాధనలో అలుపెరగని కృషి చేసిన నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ : జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు ఐపీఎస్




**గద్వాల మేజర్ న్యూస్ :** స్వాతంత్ర్య సమరయోధుడు, తొలి, మలిదశ తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో కీలక భూమిక పోషించిన కొండా లక్ష్మణ్ బాపూజీ గారి జయంతి వేడుకలను శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ స్వాతంత్ర పోరాటం, నిజాం నిరంకుశ వ్యతిరేక ఉద్యమం, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఐదు దశాబ్దాలుగా అలుపెరగని కృషి చేశారని, దేశసేవకు అంకితమైన వ్యక్తి కొండాలక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. కొమరంభీం జిల్లా, వాంకిడి గ్రామంలో 1915 సెప్టెంబర్ 27న జన్మించారు. 1952 ఎన్నికల్లో తొలిసారి ఆసిఫాబాద్ నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన కొండాలక్ష్మణ్ బాపూజీ హైదరాబాదు, ఆంధ్రప్రదేశ్ శాసనసభలకు ప్రాతినిధ్యం వహించారని, శాసన సభ డిప్యూటీ స్పీకర్ గా, ఎక్సైజ్, చేనేత, చిన్నతరహా పరిశ్రమల శాఖ మంత్రిగా ప్రజలకు సేవలు అందించారని అన్నారు. 1969 తెలంగాణ తొలి దశ, మలి దశ ఉద్యమంలో కీలక భూమిక పోషించారని వారి జీవిత పోరాటం భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలిచిందని అన్నారు . ఈకార్యక్రమంలో సాయుధ దళ డి.ఎస్పి నరేందర్ రావు, ఆర్ ఐ లు వెంకటేష్, హరీఫ్, కార్యాలయ సూపరి%శీ%డెంట్స్ నయీం , కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ లలిత త్రిపుర సుందరి అలంకరణ రూపంలో దర్శనం ఇచ్చిన భవాని మాత



**కొత్తకోట రూరల్ మేజర్ న్యూస్:** దేవి శరన్నవరాత్రులలో కొత్తకోట పట్టణంలో అంబా భవాని మాత ఆరవ రోజు శ్రీ లలిత త్రిపుర సుందరి అలంకరణ రూపంలో ఇచ్చిన భవాని మాత శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం అమ్మవార్లను శ్రీ లలిత త్రిపుర సుందరి దేవి అలంకారంతో అలంకరించి భక్తులకు దర్శింప చేశారు. వాసవి కన్యక పరమేశ్వరి దేవాలయంలో నేటి పూజలను పురస్కరించుకొని ఈరోజు ఉదయం శ్రీ లలిత సహస్ర హోమం మరియు సహస్ర గౌరీ దేవి పూజ నిర్వహించారు . సహస్ర గౌరీదేవి పూజకుగాను పసుపుతో తయారుచేసిన ఒకవేయి పసుపు గౌరమ్మతో సహస్ర నామవళి అర్చన చేసారు. నేడు నిర్వహించిన పూజా కార్యక్రమాలు కొత్తకోట పట్టణ అధ్యక్షుడు భీమ చంద్రకాంత్ ఆధ్వర్యంలో పట్టణ ఆర్యవైశ్యులు బాలకృష్ణ, భీమరవి కుమార్, బాదం విజయ్ కుమార్, కొండ బాలస్వామి, ఎలిశెట్టి లక్ష్మయ్య, సీతారాములు మరియు ఇటుకూరి రవీందర్, గౌతమ్, భీమ కిషోర్ గార్లు పాల్గొని పూజ కార్యక్రమాలు నిర్వహించారు.

## భారీ వర్షాల కారణంగా ప్రజల అప్రమత్తంగా ఉండాలి.




**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** మండల ప్రజలంతా భారీ వర్షాల కారణంగా అప్రమత్తంగా ఉండాలని ఎస్సై హిమబిందు అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాతబడిన ఇళ్లల్లో ఉండకూడదని ప్రభుత్వ భవనాలలో తలదాచుకోవాలని ఆమె తెలియజేశారు. విద్యుత్ స్తంభాలకి దూరంగా ఉండాలని, అవసరమైతే తప్ప ఇల్ల నుంచి రోడ్లపైకి రాకూడదని ఆమె ప్రజలను హెచ్చరించారు. వాహనదారులు తాత్కాలికంగా నిర్మించిన వంతెనలపై వెళ్లేటప్పుడు జాగ్రత్తగా వెళ్లాలని అన్నారు. భారీగా కురుస్తున్న వర్షాల కారణంగా పెబ్బేరు నుండి కొల్లాపూర్ వెళ్లే రహదారిలో షేర్ పల్లి సమీపంలో గల బ్రిడ్జి పూర్తి కాకపోవడం వలన తాత్కాలికంగా నిర్మించిన వంతెనపై వరద నీరు ఎక్కి పారడంతో పెబ్బేరు రెండవ ఎస్సై దివ్య, శ్రీరంగాపూర్ మండల ఎస్సై హిమబిందు వాహనదారులు ఇబ్బందులకు గురికాకుండా జెసిబి సహాయాలతో రోడ్డుకు మరమ్మత్తు చేయించడం జరిగింది.

## ఆచార్య శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతి ఉత్సవాలు



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు కర్నాటి తిరుపతయ్య పాల్గొని ఆచార్య శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ స్వాతంత్రోద్యమంలో మరియు తెలంగాణ తొలి ఉద్యమం 1969 లో తన మంత్రి పదవికి రాజీనామా చేసి పదవుల కంటే తెలంగాణ ప్రజలకు మేలు జరగడం ముఖ్యమని నమ్మిన గొప్ప మహనీయుడు అని మరియు మలి ఉద్యమం లో 90 ఏళ్ల వయసులో చేసిన త్యాగాలను సేవలను కొనియాడుతూ వారి స్ఫూర్తితో మనము తెలంగాణకు, మరియు పద్మశాలి సమాజానికి సేవ చేయడానికి ముందుండాలని కోరారు. పద్మశాలి సంఘ నాయకులు కొంగరి రమేష్ ఆచార్య శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితంలో చేసిన పోరాటాలను గుర్తు చేస్తూ వారి బాటలో మనం నడవాలని తెలియజేశారు. పట్టణ పద్మశాలి సంఘం నాయకులు కుకుడాల వెంకటస్వామి , బోడ సురేందర్ కొండా లక్ష్మణ్ బాపూజీ త్యాగాలను స్మరించినారు. ఈ కార్యక్రమంలో జిల్లా పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి సాక కుమారస్వామి , కోశాధికారి క్యామ శ్రీరాములు, మేదారం రాజు, రామ్మోహన్ శ్యామ్ సుందర్ బిసి సంఘం నాయకులు సుబ్బయ్య భాస్కర్ గౌడ్ కలెక్టరేట్లోని వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

## ప్రకృతితో మమేకమయ్యేది బతుకమ్మ పండగ. - అదనపు కలెక్టర్ కిమ్యా నాయక్.



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్:** ప్రజలు ప్రకృతితో మమేకమయ్యే పండుగ బతుకమ్మ అని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్ అన్నారు. శనివారం సాయంత్రం ఐ.డి. ఒ.సి ప్రాంగణంలో జిల్లా రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలకు అదనపు కలెక్టర్ రెవెన్యూ సందర్శించారు. తీరొక్క పువ్వులతో ముస్తాబు చేసిన బతుకమ్మ ప్రతిమకు పూజలు చేసారు. రెవెన్యూ, క్రీడలు, ప్రణాళిక, ఆర్ అండ్ బి, సివిల్ సప్లై, ఎంప్లాయిమెంట్ ఉద్యోగులు బతుకమ్మ చుట్టూ బొడ్డెమ్మలు వేసి ఆటలు ఎంతో ఆకర్షించాయి. ఏఓ భాను ప్రకాష్, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, డివైఎస్ ఓ సుధీర్ రెడ్డి, డి సెక్షన్ సూపరిండెంట్ మదన్, ఏడి సర్వే బాలకృష్ణ, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జోగులాంబ అమ్మవారి సేవలో సీఎం రేవంత్ రెడ్డి సతీమణి



**అలంపూర్ మేజర్ న్యూస్ :** అలంపూర్ ఐదో శక్తిపీఠం శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర ఆలయాలను శనివారం తెలంగాణ సీఎం రేవంత్ సతీమణి కుటుంబంతో కలిసి ఉభయ ఆలయాలను దర్శించుకున్నారు. ముందుగా స్వామివారి అభిషేకం అమ్మవారి చండీ హోమం పాల్గొన్నారు. వీరికి దేవస్థానం వారు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అర్చకుల చేత తీర్థప్రసాదాలు అందించి శేషవస్త్రంతో సత్కరించారు.వీరి వెంట అలంపూర్ మాజీ %మీరాా% సంపత్ కుమార్, గద్వాల కాంగ్రెస్ ఇంచార్జ్ సరితమ్మ, జిల్లా గ్రంథాలయ చైర్మన్ నీలి శ్రీనివాసులు స్థానిక కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## అలంపూరు టూరిజంలో ఘనంగా మహమ్మద్ ఇస్మాయిల్ జన్మదిన వేడుకలు



**అలంపూర్ మేజర్ న్యూస్ :** శనివారం అలంపూర్ పట్టణంలోని టూరిజం నందు %ూా×జజ% కార్యదర్శి %ణణీ.ూాా% సంపత్ కుమార్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర టెలికాం సలహా కమిటీ సభ్యులు మహమ్మద్ ఇస్మాయిల్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. కేక్ కట్ చేసి మహమ్మద్ ఇస్మాయిల్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ గారు మాట్లాడుతూ మహమ్మద్ ఇస్మాయిల్ హార్థిక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఆయురారోగ్యాలతో,నిండు నూరేళ్ళు సంతోషంగా వుండాలని ఆశిస్తూ... ఇలాగే ప్రజా జీవితంలో నిరంతరం కొనసాగాలని ఆ భగవంతుడిని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రవల్లి మండలం వేముల స్టేజి దగ్గర రోడ్డు ప్రమాదం పలువురికి గాయాలు




**అలంపూర్ మేజర్ న్యూస్ :** ఎర్రవల్లి మండలం వేముల స్టేజి సమీపంలో ఆగి ఉన్న లారీని ఢీకొన్న బొలెరో వాహనం, ఇద్దరికీ గాయాలు వెనకనే వస్తున్న హైదరాబాద్ టు బెంగళూరు 18 మంది ప్రయాణికులతో వెళ్తున్న ప్రైవేటు స్మార్ట్ బస్సు సడన్ బ్రేక్ వేయడంతో అదుపుతప్పి బోల్తా,ప్రయాణికులకు స్వల్ప గాయాలు ప్రమాదంలో గాయపడిన వారిని కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు

## పిచ్చికుక్క దాడిలో ముగ్గురికి గాయాలు



**రాజోలి మేజర్ న్యూస్:** రాజోలి మండల పరిధిలోని పచ్చర్ల గ్రామంలో ఓ పిచ్చి కుక్క వీధుల వెంట తిరుగుతూ స్వైర విహారం చేస్తూవీధుల్లో వెళుతున్న వారిపై దాడి చేసి గాయపరిచింది. ఈ దాడిలో గ్రామానికి చెందిన బోయ మాదేశ్, కుమ్మరి కామేష్, తెలుగురాజేశ్వరి ని తీవ్రంగా గాయపరిచింది. గ్రామంలో ఏ కుక్కను చూసినా ప్రజలు భయాందోళకు గురవుతున్నారు. గ్రామంలో కుక్కల సంతతి విపరీతంగా పెరగడంతో వాటి స్వైర విహారం ఎక్కువైందని, ఎక్కడ చూసినా గుంపులుగా దర్శనమిస్తున్నాయి. ప్రస్తుతం దసరా సెలవులు కావడంతో పిల్లలువీధుల్లోఆడుకునేందుకు వెళ్తుండటంతో తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఏ కుక్క ఎక్కడి నుంచి వచ్చి దాడి చేస్తుందోనని భయపడుతున్నారు. అధికారులు వెంటనే చర్యలు తీసుకుని గ్రామాల్లో వీధి కుక్కలను పట్టుకుని ఇతర ప్రాంతాలకు తరలించాలని ప్రజలు కోరుతున్నారు.

## ఆరవ రోజు లలితా దేవి అలంకరణ



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో నిర్వహిస్తున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శనివారం ఆరవ రోజు వాసవి కన్యకా పరమేశ్వరి మాత నులలితా దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉత్సవ కమిటీ



ఆధ్వర్యంలో విశేష పూజల అనంతరం మహానీరాజనం సమర్పించి తీర్థప్రసాదాలను అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా డీఎస్పీ శ్రీనివాస్ ఆలయానికి చేరుకోవడంతో ఉత్తమ కమిటీ ఆయనను ఘనంగా స్వాగతం పలికి పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. సాయంకాలం ప్రదోష పూజ పల్లకి సేవ డోలో ఉత్సవం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీతో పాటు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలిబీ ఎస్సై హిమబిందు.



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపూర్ మండలంలో మండల ప్రజలకు పలు చట్టాల గురించి అవగాహన కార్యక్రమాన్ని మండలంలో గాంధీ చౌక్ నందు ఏర్పరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సై మాట్లాడుతూ సైబర్ నేరగాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వయసు నిండని చిన్నారులకు పెళ్లి చేసిన అది చట్ట విరుద్ధమని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ని తప్పనిసరిగా వాడాలని, వాహనానికి సంబంధించిన డాక్యుమెంట్స్ నీ పోలీసు వారు అడిగిన సమయంలో చూపించాలని ఆమె అన్నారు. ట్రాఫిక్ రూల్స్ ని అధిగమించకూడదని వాహనదారులని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై హిమబిందుతో పాటుగా పోలీస్ సిబ్బంది, మండల ప్రజలు పాల్గొన్నారు.

## పేట ఎస్పీగా జి.వినీత్ యోగేష్ గౌతం హైద్రాబాద్‌కు బదిలీ



**నారాయణపేటజిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్:** నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ బదిలీఅయ్యారు. ఆయన స్థానంలో ఎస్పీగా జి.వినీత్ ను ప్రభుత్వం నియమిం చింది. ప్రభుత్వం 23మంది ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ శుక్రవారం రాత్రి రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఎస్పీ యోగేష్ గౌతమ్ ను సైబరాబాద్ కమిషన రేట్ పరిధిలోని రాజేంద్రనగర్ డీసీపీగా బదిలీ చేశారు. జిల్లా నూతన ఎస్పీగా జీ. వినీత్ నియమితులయ్యారు.

## మండలంలో జాతీయ మానసిక ఆరోగ్య సర్వే విజయవంతం.



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగపూర్ మండలం శ్రీరంగపూర్ గ్రామంలో జాతీయ మానసిక ఆరోగ్య సర్వే%-%2 విజయవంతంగా పూర్తి చేశారు. ఈ సర్వేను ఏ ఐ ఐ ఎం ఎస్ బీబీనగర్, నిమ్హాన్స్ బెంగళూరు ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ ఇన్వెస్టిగేటర్స్ డా. వామన్ కుల్కర్ని, డా. సాయికృష్ణ తిక్కా మార్గదర్శకత్వంలో, మెడికల్ ఆఫీసర్ డా. రాముడు పర్యవేక్షణలో నిర్వహించారు. దేశవ్యాప్తంగా 36 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో జరుగుతున్న ఈ భారీ అధ్యయనంలో 18 ఏళ్లు పైబడిన పెద్దలు, 13%-%17 ఏళ్ల కౌమారదశ వయస్కులలో మానసిక ఆరోగ్య సమస్యల ప్రాబల్యం, నమూనాలు, లక్షణాలను అంచనా వేయడం లక్ష్యంగా ఎమ్మెస్ ఆర్ఎస్%-%పి పి ఎస్ పద్ధతిలో బహుళ-దశ, స్తరీకరించబడిన, యాదృచ్ఛిక క్లస్టర్ నమూనాలు ఉపయోగిస్తున్నారు. జిల్లాల ఎంపికలో నీతి ఆయోగ్ పేదరిక సూచిక, పట్టణ%-%గ్రామీణ కేటాయింపు, గిరిజన ప్రాతినిధ్యానికి ప్రాధాన్యం కల్పించారు. శ్రీరంగపూర్ సర్వేలో మానసిక ఒత్తిడి, డిప్రెషన్, వృద్ధాప్య సమస్యలు, మద్యపానం, మహిళల ఆరోగ్యం, పిల్లల పోషణ వంటి అంశాలపై దృష్టి సారించి, ప్రజలకు అవగాహన కల్పిస్తూ బ్రోచర్లు పంచడం, ప్రాథమిక వైద్య సలహాలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ.ఎన్.ఎం శ్రీదేవి, ఆశావర్కర్లు కె.జ్యోతి, కె.కల్పన సహకారంతో, తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య బృంద సభ్యులు వినిత, తిరుపతి, మణికంఠ, రంజిత్ యాదవ్ సర్వేను విజయవంతంగా పూర్తి చేశారు. అదేవిధంగా ఆత్మహత్య నివారణ, గిరిజన మానసిక ఆరోగ్యం, విపత్తుల ప్రభావాలు, వాతావరణ మార్పు ప్రభావం, పని ప్రదేశంలో మానసిక ఆరోగ్యం, సంస్థాగత వ్యక్తుల మానసిక ఆరోగ్యం వంటి అంశాలపై చర్చించారు. ఈ సర్వే ద్వారా భవిష్యత్ జాతీయ మానసిక ఆరోగ్య విధానాల రూపకల్పనకు కీలక డేటా సేకరణ జరగనుంది. అలాగే మానసిక సమస్యల కోసం 14416 టెలిమనస్ హెల్ప్‌లైన్ ద్వారా తక్షణ సలహా అందించే అవకాశాన్ని ప్రజలకు తెలియజేశారు.

## ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వర్తించాలి - డీఎస్పీ నల్లపు లింగయ్య



**కృష్ణ మేజర్ న్యూస్ :** పోలీస్ ఉద్యోగం ఎంతో బాధ్యతాయుతమైందని విధి నిర్వహణలో ప్రతి ఒక్కరు ప్రజల మన్ననలు పొందుతూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని డీఎస్పీ నల్లపు లింగయ్య అన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా నారాయణపేట డిఎస్పి నల్లపు లింగయ్య శనివారం కృష్ణ పోలీస్ స్టేషన్ ను తనిఖీ నిర్వహించారు. ముందుగా మక్తల్ సీఐ రామ్లాల్, ఎస్సై ఎస్ఎం .నవీద్ లు డిఎస్పి కి పూల మొక్క అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డిఎస్పి ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి, పరిశుభ్రంగా ఉంచుకోవాలని అధికారులకు తెలిపారు. ఆనంతరం పోలీస్ స్టేషన్ లోని రికార్డులు, పెండింగ్ కేసులు, కేసుల దర్యాప్తు, సిబ్బంది పనితీరు మొదలైన వాటినీ పరిశీలించారు. ఆనంతరం డిఎస్పీ మాట్లాడుతూ ప్రజా సమస్యలను వేగవంతంగా పరిష్కరించే విధంగా మరింత కృషి చేయాలని, పిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడాలని పలు సూచనలు సలహాలు సూచించారు. చట్ట ప్రకారం సమయానికి కేసుల పరిష్కారం చేసి ప్రజలకు మెరుగైన సేవలందించడంలో కృషి చేయాలని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణ నేరాల నియంత్రణలో నూతన పద్ధతులు ఆలంబించాలని ఆదేశించారు. ప్రతి ఒక్కరూ యూనిఫామ్ నిట్ టర్నవట్ ఉండాలని, క్రమశిక్షణ, సమయపాలన పాటించాలన్నారు. సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉంటే ఎస్పీ , దృష్టిలో ఉంచి వాటిని పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం పోలీసు అధికారులు సిబ్బందితో కలిసి ఆవరణలో మొక్కలు నాటారు. ఈ తనిఖీల్లో మక్తల్ సీఐ రామ్ లాల్, ఎస్సై నవీద్, పోలీసు సిబంది పాల్గొన్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు చిరస్మరణీయం అదనపు కలెక్టర్ శ్రీను



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** స్వాతంత్ర్య సమరయోధులు కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు చిరస్మరణీయమని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను అన్నారు. జిల్లా వెనుక బడిన తరగతుల శాఖ ఆధ్వ ర్యంలో శనివారం జిల్లా కలె క్టరేట్ లోని ప్రజా వాణి హాల్ లో ఏర్పాటు చేసిన కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకల్లో పాల్గొన్న అదనపు కలెక్టర్ బాపూజీ చిత్ర పటానికి పూల మాల వేసి ఘన నివా ళులర్పించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ నిబద్ధత కలిగిన నాయకు డిగా వెనుకబడిన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా తెలం గాణ కోసం పోరాడిన గొప్ప వ్యక్తిగా కొండా లక్ష్మణ్ బాపూ జీ చరిత్రలో నిలిచిపోతారని కొనియాడారు. ఈ కార్యక్ర మంలో ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్, కలెక్టరేట్ ఏవో జయసుధ, వెనుక బడిన తరగతుల సంక్షేమ అధికారి ఖలీల్, వసతి గృహ వార్డెన్లు, కలెక్టరేట్ ఉద్యోగులు, బీసీ వెల్ఫేర్ కార్యాలయ సిబ్బంది, బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలి

### - సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్, వీరయ్య






**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** రాజ్యాంగాన్ని, ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్. వీరయ్య అన్నారు. ఎల్ఐసి-ఐసిఈయు ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ 33 వ అన్యువల్ జనరల్ బాడీ సమావేశాల సందర్భంగా శనివారం కల్వకుర్తిలోని టీఎస్ యుటిఎఫ్ భవనంలో సెమినార్ నిర్వహించారు. ఈ సెమినార్ కు ప్రధాన వక్తలుగా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ వీరయ్య, ఎల్ఐసి సౌత్ జోన్ సంయుక్త కార్యదర్శి జి.తిరుపతయ్య పాల్గొన్నారు. ఎల్ఐసి సమావేశాల సందర్భంగా వివిధ ప్రజా సంఘాల కు చెందిన సిఐటియు, యుటిఎఫ్, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, ఎస్ఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు, ముందుగా పట్టణంలో ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి యుటిఎఫ్ భవనం వద్దకు చేరుకొని జెండావిష్కరణ కార్యక్రమం చేయడం జరిగింది, ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు వీరయ్య మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వ పాలనలో కార్పొరేట్ సంస్థలు అంబానీ ఆదానిల ఆస్తులు పెరిగాయన్నారు, దేశంలో సంపద సృష్టించేది కష్టపడి పనిచేసేది కార్మికులు తప్ప అంబానీ ఆదానీలు కాదని ఆయన పేర్కొన్నారు, కానీ కష్టపడి పనిచేసే అసంఘటిత రంగ కార్మికులు కనీస సౌకర్యాలు లేకుండా జీవిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దేశం అభివృద్ధి కావాలంటే సంపద ప్రజల వద్దకు చేరాలని సంపద ప్రభుత్వం వద్ద ప్రజల వద్ద ఉంటే విద్యా వైద్యం ఉద్యోగాలు ఆహారాలు జీవన ప్రమాణ స్థాయి ప్రజలకు మెరుగైన వసతులు ఉంటాయన్నారు, రిజర్వేషన్లు ఉద్యోగాలు ప్రభుత్వ ఉద్యోగాలకు తిలోదకాలు ఇచ్చేశారని అందువల్ల నిరుద్యోగం పెరిగిందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను భారత రాజ్యాంగం కాపాడుతుంది కానీ మోడీ ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని రద్దు చేయాలని చూస్తున్నారన్నారు, ఎలక్షన్ కమిషన్ న్యాయవ్యవస్థను సిబిఐ లాంటి సంస్థలను తన గుప్పిట్లో పెట్టుకుని ప్రశ్నించే వారిపై అణిచివేత కార్యక్రమం చేపట్టారన్నారు, రాజ్యాంగన్ని, ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవాల్సిన బాధ్యత భారతదేశంలోని ప్రతి పౌరుడి పైన ఉన్నదని దీనికి ఐక్య పోరాటాలే మార్గమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి-ఐసిఈయు హైదరాబాద్ బ్రాంచ్ నాయకులు మధు, కల్వకుర్తి బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు హుస్సేన్ పాషా, లక్ష్మణాచారి కోశాధికారి నాగేష్, స్రవంతి నిరంజనమ్మ, సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి. ఆంజనేయులు, ఆర్. శ్రీనివాసులు, యుటిఎఫ్ ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు ఏపీ మల్లయ్య, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పులిజాల పరుశురాములు, యుటిఎఫ్ సీనియర్ నాయకులు చిన్నయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు చింత ఆంజనేయులు, జిల్లా అధ్యక్షులు చిలుక బాల్ రెడ్డి, ఎల్ఐసి ఏజెంట్స్ యూనియన్ లియాఫీ నాయకులు తాళ్ల వెంకటయ్య గౌడ్, సిపిఎం నాయకులు కృష్ణారెడ్డి, బాలస్వామి, శివరాములు, ఎల్. బక్కయ్య, రామకృష్ణ, వెంకటేష్, భీమరాజు, సుల్తాన్, జగన్, మల్లేశ్ తదితరులు ఉన్నారు.

## బతుకమ్మ పండుగ మన తెలంగాణ సాంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక

### - జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్





**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టరేట్ ఆవరణలో వైద్య మరియు ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ దీపాలంకరణ చేసి పూజా కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం సాంప్రదాయ బతుకమ్మ ఆడుతూ, పూలతో అలంకరించిన బతుకమ్మల చుట్టూ మహిళా ఉద్యోగులతో కలిసి ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, “బతుకమ్మ పండుగ మన తెలంగాణ సాంస్కృతిక విలువలను ప్రతిబింబించే గొప్ప సంప్రదాయం. పూలతో అలంకరించే ఈ ఉత్సవం ప్రకృతి, పర్యావరణ పరిరక్షణకు సంకేతం. సమాజంలో మహిళల ఆధ్యాత్మిక శక్తి, ఐక్యత, ఆనందం బతుకమ్మ ద్వారా వ్యక్తమవుతుంది. ఈతరహా పండుగలు మన భవిష్యత్ తరాలకు సాంప్రదాయాల పరిరక్షణకు మార్గదర్శకాలు అవుతాయి” అని తెలిపారు. వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుంచి వచ్చిన మహిళా ఉద్యోగులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పలు రకాల పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించి, కలెక్టరేట్ ప్రాంగణాన్ని ఉత్సవ శోభతో ముస్తాబు చేశారు. పాడుతూ, ఆడుతూ సాంప్రదాయ వాతావరణాన్ని పునరావృతం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే. రవికుమార్, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ వెంకట దాస్, డాక్టర్ భీమా నాయక్, డాక్టర్ తారా సింగ్, డాక్టర్ వాణి, డాక్టర్ ప్రసన్నతో పాటు డిప్యూటీ జిల్లా మాస్ మీడియా అధికారి రాజగోపాల చారి, డిపిఓ రేనయ్య, ఏపీవోలు విజయ్ కుమార్, విజయ్, కొట్ర నిరంజన్, హెల్త్ ఎడ్యుకేటర్ నరసింహ, పర్యవేక్షణ సిబ్బంది శ్రీనివాసులు, ఫసియుద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

## కొండా లక్ష్మన్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ఎస్పి





**పాలమూరు మేజర్ న్యూస్:** కొండా లక్ష్మన్ బాపూజీ జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం లో శనివారం ఎస్పీ డి. జానకి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లు అర్పించారు. కొండా లక్ష్మన్ బాపూజీ తెలంగాణ ఉద్యమంలో పోరాడిన మహానుభావుడని ఆయన ఆలోచనలు, త్యాగం మరియు ప్రజాసేవకు అంకితభావం అందరికీ ఆదర్శమని కొనియాడారు.యువత ఆయన జీవితం నుండి ప్రేరణ పొందాలని, సమాజానికి ఉపయోగపడే మార్గంలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో ఏ ఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, డిఎస్పి, ఏఎస్ఐ, ఏవో లు శ్రీనివాసులు, రుక్మిణి భాయి, కృష్ణయ్య, నగేష్,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. కోర్ట్ డ్యూటీ అధికారులతో సమావేశం : కోర్ట్‌లో పెండింగ్‌లో ఉన్న కేసులపై ఎస్పీ డీ.జానకి శనివారం ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ప్రతి కేసు పురోగతిని నిరంతరం సమీక్షిస్తూ, అవసరమైన సమాచారం ఉన్నతాధికారులకు వెంటనే అందించాలని సూచించారు. సాంకేతిక సౌకర్యాలను ఉపయోగించి కోర్టు సంబంధిత పత్రాలను సమయానికి సిద్ధంచేసి సమర్పించడంలో చురుకుగా వ్యవహరించాలని ఆదేశించారు. సమావేశంలో డీ సీ ఆర్ బీ డీ ఎస్పీ రమణా రెడ్డి, ఇన్స్పెక్టర్ మగ్దూమ్ అలీ, కోర్టు లైజన్ అధికారులు, కోర్ట్ డ్యూటీ అధికారులు, ఐ టీ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను నిర్వహించిన మున్సిపల్ అధికారులు



**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పురపాలక సంఘ కార్యాలయం ఆవరణలో శుక్రవారం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 111 వ జయంతి వేడుకలను మునిసిపల్ కమిషనర్ సీహెచ్ సైదులు ఘనంగా నిర్వహించాం అని అన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నిరంకుశ నిజాం వ్యతిరేక తెలంగాణ ఉద్యమ నాయకులలో ప్రముఖుడీగా, ఉద్యమంలో చురుకుగా పాల్గొంటు మలిదశ ఉద్యమానికి ఊపిరిలూదిన ఉద్యమ నేతగా, నిఖార్సయిన తెలంగాణ వాదిగా, రాజకీయ వేత్తగా, తెలంగాణ ఉద్యమం కోసం తన మంత్రి పదవిని సైతం తృణ ప్రాయంగా రాజీనామా చేసిన నిజమైన నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు. అనంతరం వారి జన్మదినం సందర్బంగా ఘనంగా నివాళులర్పిస్తున్నట్లు తెలిపారు. అంత మహనీయుడిని ఆయన జన్మ దినం సందర్బంగా స్మరించుకోవడం మన అందరి బాధ్యత అని, వారి సేవలను గుర్తిస్తూ అధికారికంగా జన్మదిన వేడుకలను నిర్వహించడం సంతోషకరమైన విషయమని తెలియజేశారు. కార్యక్రమం లో మునిసిపల్ జూనియర్ అకౌంట్ ఆఫీసర్ పరిమళ రాణి, టిపిబిఓ సాత్విక్, సీనియర్ అసిస్టెంట్ లక్ష్మన్న, జూనియర్ అసిస్టెంట్ మహేష్, జూనియర్ అకౌంటెంట్లు అసిఫ్, స్టాలిన్, వార్డ్ ఆఫీసర్లు భరత్, నారాయణ, పెద్దారెడ్డి, మధు, రామకృష్ణ, బిల్ కలెక్టర్లు లక్ష్మి రేఖ, నాగరాజు, నరేష్, అడివన్న, వీరేష్, మెప్మా సిబ్బంది, ఆర్పిలు మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బతుకమ్మ ఉత్సవాలు



**కోస్గి మేజర్ న్యూస్:** తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. శనివారం పట్టణంలోని రజక సంఘం మహిళలు, యువతులు, చిన్నారులు అందరూ తారతమ్యం లేకుండా ఘనంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. రజక సంఘం ఆధ్వర్యంలో మహిళలు రంగురంగులపూలతో అలంకరించిన బతుకమ్మలను ఆట పాటలతో ఊరేగింపుగా స్థానిక దండం చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.

## అంబా భవాని మాత దర్శనం చేసుకున్న మాజీ ఎంఎల్ఏ ఎస్.రాజేందర్ రెడ్డి



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** దామరగిద్ద మండల పరిధిలోని ఆశన్ పల్లి గ్రామంలోని శ్రీశ్రీశ్రీ అంబా భవాని దేవాలయం పునర్నిర్మాణం పూర్తి చేసుకున్న సందర్భంగా ,దసరా నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని మాజీ శాసన సభ్యులు ,బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎస్.రాజేందర్ రెడ్డి ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఆయనతో పాటు కుమారుడు యస్.అమృత్ రెడ్డి హాజరై అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు.ఇట్టి కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ వెంకటమ్మ ,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు దశరత్ రెడ్డి తో పాటు పలువురు నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## లలితా త్రిపుర సుందరీ దేవి అవతారంలో అమ్మవారు



**లింగాల, మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన లింగాల మార్కెట్ యార్డులో దుర్గామాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గామాత అమ్మవారు శనివారం లలిత త్రిపుర సుందరి దేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. అర్చకులు ధరూరి రామాచార్యులు వేద మంత్రోచ్ఛరణల మధ్య బొమ్ము శ్రీకాంత్, స్వరూప దంపతులతో కలిసి భక్తులు సాంప్రదాయ రీతిలో పూజలు నిర్వహించారు. భక్తులు రకరకాల నైవేద్యాన్ని దేవతకు సమర్పించారు. దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజు భక్తులు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నారు. భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అల్పాహారాన్ని అందిస్తున్నారు. ఈకార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు చెవ్వ మురళి,బాలరాజు, రామకృష్ణ, కందికొండ సాయి శంకర్,శ్రీకాంత్, కిషోర్, నరేష్, రంజిత్, శివ, హరిబాబు,నితిన్, మణిదీప్, నవదీప్ తదితరులు పాల్గొన్నారు.

## 17వ వార్డులో స్పీడ్ బ్రెకర్ల ఏర్పాటు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డులో స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేశారు.అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ చొరవతో దుల్ పేట విధి చౌడేశ్వరి మందిర్,ఈశ్వర్ మందిర్ దగ్గర రెండు చోట్ల శనివారం స్పీడ్ బ్రేకర్ లను మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు నామాజీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.ఈ సంద ర్భంగా నందు నామాజీ మాట్లాడుతు ఈ ప్రాంతంలో స్పీడ్ బ్రేకర్స్ లేకపోవడం వల్ల అనేక ప్రమాదాలు జరిగా యని అన్నారు.పరిస్థితిని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ కువ్విన్నవించడంతో వెంటనే సహకరించి ఏర్పాటు చేయించారని అన్నారు. సహ కరించిన అదనపు కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు. కార్య క్రమంలో ఉమాకాంత్, అర్జు న్,చేతన్, కాంట్రాక్టర్ వడ్డే శ్రీని వాస్ పాల్గొన్నారు.

## మక్తల్ టౌన్‌లో 15 కోట్లతో 300 ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు...

### - తొలి విడతలో భాగంగా పలువురు లబ్ధిదారులకు.. లక్ష రూపాయల బిల్లులు మంజూరు...

### - సీఎం రేవంత్ మంత్రి వాకిటి శ్రీహరి లకు ధన్యవాదాలు తెలిపిన లబ్ధిదారులు...



**మక్తల్ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి వాకిటి శ్రీహరి గారి ఆధ్వర్యంలో మఖ్తల్ నియోజకవర్గ వ్యాప్తంగా ఇండ్లు లేని నిరుపేదలకు దాదాపు 3500 ఇందిరమ్మ ఇండ్లు కేటాయించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని పలువురు లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.మక్తల్ పట్టణంలో 15 కోట్ల రూపాయలతో 300 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లను కేటాయించగా... ఇప్పటికే పలుచోట్ల బేస్ మెంట్ పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు తొలి విడతలో భాగంగా లక్ష రూపాయలు వారి అకౌంట్లలో జమ అయ్యాయి. మక్తల్ మున్సిపాలిటీ పరిధిలోని 1,3,4,,12,13,16, వార్డులలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ ఏ. రవికుమార్, మక్తల్ మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డ్స ఇందిరమ్మ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఇతర నాయకులు కలిసి.. లక్ష రూపాయలు జమ అయిన వారిని కలవగా... లబ్ధిదారులు పట్టరాని సంతోషం వ్యక్తం చేస్తూ.సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి వాకిటి శ్రీహరి లకు తాము జీవితాంతం రుణపడి ఉంటామని తెలిపారు.ముఖ్యంగా మక్తల్ పట్టణవాసి, స్థానికుడైన మంత్రి వాకిటి శ్రీహరి ప్రత్యేక చొరవతోనే మక్తల్ పట్టణంలో 300 ఇందిరమ్మ ఇండ్లు, నియోజకవర్గ వ్యాప్తంగా 3,500 ఇందిరమ్మ ఇండ్లను కేటాయించడం జరిగిందని, వాకిటి శ్రీహరి చూపిన చొరవకు తాము జీవితాంతం ఎంత సేవ చేసినా ఆయన రుణం తీర్చుకోలేమని లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు.గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో పదేళ్లపాటు తాము పూరి గుడిసెల్లో ఎండకు ఎండుతూ.. వానకు తడుస్తూ గడిపామని, తమకు డబల్ బెడ్ రూమ్ కేటాయిస్తామని పదేళ్లపాటు ఆశ చూపించి, చివరకు మొండి చేయి చూపారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత స్థానికుడు, మంత్రి వాకిటి శ్రీహరి చొరవతో తమకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా, తొలి విడతలో భాగంగా లక్ష రూపాయలు తమ అకౌంట్లలో జమ అయ్యాయని ఆనందం వ్యక్తం చేశారు. బిల్లులు మంజూరు కావని, ఇండ్లు కట్టుకొని అప్పుల పాలు కావద్దని.. లబ్ధిదారులను మభ్యపెడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. అలాంటి వారి మాటలు నమ్మి మోసపోవద్దని... నూటికి నూరు శాతం కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇంటికి 5 లక్షల రూపాయలు విడతల వారీగా తప్పకుండా మంజూరు చేస్తుందని, ఇందుకు నిదర్శనమే తొలి విడతలో లక్ష రూపాయలు జమ చేశామని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు కట్ట సురేష్ కుమార్ గుప్తా, గోలపల్లి నారాయణ, వల్లంపల్లి లక్ష్మణ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు శాలంబిన్ ఉమర్, ఫయాజ్ ,కట్ట వెంకటేష్, బోయ వెంకటేష్, ప్రవీణ్ కుమార్, గుంతల్లి శివకుమార్, టీవీ9 వెంకటేష్ ,గుంతల్లి శివకుమార్, నరసింహులు గౌడ్, అసముద్దీన్, రహీం పటేల్, సర్ఫరాజ్ , జి.రవికుమార్, జి .కొండయ్య, మిస్కిన్ నాగరాజు , కర్రెమ్ అంజప్ప ,నరసింహులు, చిన్న అంజప్ప, ఇతర నాయకులు%ు% వార్డ్ ఆఫీసర్స్ మహేశ్వరి, ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వరద ఉధృతి వల్ల రాకపోకలకు అంతరాయం...!

### - బ్రిడ్జి నిర్మించాలని డిమాండ్ చేస్తున్న వీరన్నపల్లి గ్రామ రైతులు...



**బాలానగర్, మేజర్ న్యూస్ :** వర్షం దాటికి ఎగువన ఉన్న కాకర్జాలా పెద్ద చెరువు నిండిపోయి అలుగు నీరు దిగువన రావడంతో తమ పంట పొలాలు దెబ్బ తింటున్నాయని వీరన్నపల్లి మీదుగా దేపల్లి రోడ్డు మధ్య భాగంలో వరద ఉధృతి కొనసాగడంతో తమ రాకపోకలు ఆగిపోతున్నాయని వీరన్నపల్లి గ్రామ రైతులు ప్రజలు పేర్కొంటున్నారు. వ్యవసాయ పంటపొలాలకు వెళ్లలేకపోతున్నామని కల్వర్టు దాటలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా ఉదయం సాయంత్రం సమయంలో పశువులు దాటాలన్న పాలు పిండడానికీ వెళ్లాలన్న తాము ఇబ్బందులకు గురికాల్సిన పరిస్థితి దాపురిస్తుందని అంటున్నారు. గత 30 ఏళ్ల నుండి ఈ సమస్య ఉందని గతంలో అధికారులకు గత ప్రభుత్వాలకు విన్నవించినప్పటికీ తమ సమస్య పరిష్కరించలేదని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే దేపల్లి గ్రామానికి కూడా ఇదే రోడ్డు గుండా వెళ్లాల్సి వస్తుందని గ్రామాల రాకపోకల మధ్య వరద ఉధృతి సమస్యగా మారిందని అంటున్నారు. అలాగే వ్యవసాయ కూలీలు కోళ్ల ఫారాలకు వెళ్లే కూలీలు కూడా వెళ్లలేకపోతున్నారని గ్రామానికి సంబంధించిన వ్యవసాయ పంటపొలాలు పూర్తిగా వరద నీటిలో మునిగిపోతున్నాయని తమ పంటలు దిగుబడి తగ్గిపోతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నెలల తరబడి రోజుల తరబడి వరద సమస్య ఉంటుందని ముఖ్యంగా వర్షాకాలం వస్తే తమకు ఈ సమస్యతో తలనొప్పిగా మారిపోతుందని దిగాలు చెందుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి బ్రిడ్జి గాని కల్వర్టు గాని నిర్మించి తమ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తే బాగుంటుందని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన నాయకులు వేణు పటేల్, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## బస్తీ దవాఖానాల్లో మెడికల్ అధికారి నియామకానికి ఇంటర్వ్యూలు

### - జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. రవి కుమార్ నాయక్



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** నాగర్‌కర్నూల్ జిల్లాలో ఆరోగ్యసేవలను మరింత బలోపేతం చేసేందుకు నేషనల్ హెల్త్ మిషన్ ఆధ్వర్యంలో బస్తీ దవాఖానాల్లో వైద్యాధికారుల నియామకానికి ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను ఒప్పంద పద్ధతిలో మెడికల్ అధికారుల నియామకానికి వాక్-ఇన్ ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డా. రవి కుమార్ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఇంటర్వ్యూలు సెప్టెంబర్ 29వ తేదీ సోమవారం ఉదయం 11 గంటలకు నాగర్‌కర్నూల్ కలెక్టరేట్ ప్రాంగణంలో జరుగనున్నాయి. అభ్యర్థులు తమ దరఖాస్తుతో పాటు అన్ని ఒరిజినల్ సర్టిఫికేట్లు మరియు ఒక సెట్ జిరాక్స్ ప్రతులతో కలెక్టరేట్‌లోని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 5 గంటల మధ్య హాజరుకావలసి ఉంటుంది. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. రవి కుమార్ నాయక్ మాట్లాడుతూ, "ప్రభుత్వం ప్రజలకు సమీపంలోనే నాణ్యమైన వైద్యసేవలు అందించాలనే లక్ష్యంతో బస్తీ దవాఖానాలను ఏర్పాటు చేసింది. ఈ నియామకాల ద్వారా జిల్లా స్థాయిలో ప్రాథమిక ఆరోగ్య సేవలు మరింతగా బలపడతాయి. అర్హత కలిగిన వైద్యులు తప్పకుండా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి" అని సూచించారు. ఆసక్తి గల అభ్యర్థులు సమయానికి ఇంటర్వ్యూకు హాజరై, అన్ని అవసరమైన పత్రాలు సిద్ధంగా ఉంచుకోవాలని జిల్లా వైద్యాధికారి కోరారు.

## గద్వాల తాలూకా లో ఎస్సీ సామజిక వర్గాల కు జెడ్పీటీసీ, ఎంపీపీలు గా అవకాశం కల్పించాలి

### - ఐజ రాజు మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా మాజీ అధ్యక్షులు , ఎంస్.పిఎస్ జిల్లా కన్వీనర్ డిమాండ్



**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల్ జిల్లాలో జనాభా ప్రాతిపదిక రిజర్వేషన్లు సరిగా జరగలేదని మండిపడ్డారు ఐజ రాజు మాదిగ ఎమ్మార్పీఎస్ వారు జనరల్ నియోజకవర్గం(గద్వాల) లో ఎస్సీ లు ప్రజా ప్రతినిధులు గా పనికి రారా? ఐదు మండ లలో ఎంపీపీ, జడ్పీటీసీ లలో ఒక్కటి కూడా ఎస్సీ లకు కేటాయించకపోవడం ఏమిటీ 70 వేల జనాభా గల ఎస్సి ను విస్మరించడం వెనక కచ్చితంగా రాజకీయ కుట్ర దాగి ఉందా? ఎస్సీ లు కేవలం ఎస్సీ నియోజకవర్గం లో మాత్రమే అర్హులా?జిల్లా ఎన్నికల అధికారి సమాధానం చెప్పాలి! అని మండిపడ్డారు, జోగులాంబ గద్వాల జిల్లా లో జనాభా దమాషా ప్రకారం రాజ్యాంగ బద్ధంగా స్థానిక ఎన్నికల లో షెడ్యూల్డ్ కులాల కు జడ్పీటీసీ, ఎంపీపీ లు గా అవకాశం కల్పించాల్సిన అధికారులు కొందరి రాజకీయ నాయకుల ఒత్తిడికి తలోగ్గి రొటేషన్ విధానం కు స్వస్తి చెప్పి పోయిన సారిలాగే ఈ సారి కూడాగద్వాల జనరల్ నియోజకవర్గం లో ఎస్సీ లకు అవకాశం లేకుండా చేశారంటు ఎస్సీ సామాజిక వర్గాల ప్రజలు ఆందోళన చెందుతూ తీవ్ర నిరాశ కు గురవుతున్నారు, కావున జిల్లా ఎన్నికల అధికారి ఇట్టి విషయం లో పునరాలోచన చేసి ఎస్సీ సామాజిక వర్గాల కు అవకాశం కల్పించాలని డిమాండ్ చేస్తున్నాం. లేదంటే ఈ విషయం పై రాష్ట్ర ఎన్నికల అధికారి దృష్టి కి తీసుకెళ్లడం తో పాటు న్యాయ స్థానాన్ని ఆశ్రయిస్తాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో ప్రదీప్ మాదిగ, వెంకటాపురం రాజు మాదిగ, తనగల భాస్కర్ మాదిగ,శేఖర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## మీరు ఆశా దీపాలు : ఎమ్మెల్యే యెన్నం



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** మీరు ఆశా కార్యకర్తలు కాదు ఆశా దీపాలు అని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఎమ్మెల్యే సతీమణి లక్ష్మి ప్రసన్న కలిసి మహబూబ్ నగర్ నియోజకవర్గానికి చెందిన ఆశా కార్యకర్తలకు దసరా పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చీరలను అందజేశారు. దసరా పండుగను అందరూ ఘనంగా జరుపుకోవాలని ఆయన అన్నారు. మీరు ప్రజలకు అందుబాటులో ఉంటూ మీరు చేస్తున్న సేవలు చాలా అమోఘం అని ఆయన చెప్పారు. అనంతరం ఎమ్మెల్యే సతీమణి యెన్నం లక్ష్మి ప్రసన్న మాట్లాడుతూ మీ అందరికీ పసుపు కుంకుమ ఇవ్వండం సంతోషంగా ఉందన్నారు. నా ఇంటి ఆడపడుచులకు పసుపు బొట్టు ఇచ్చిన అనుభూతి నాకు కలిగిందని ఆమె అన్నారు. అనంతరం ఆశా కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే సతీమణి లక్ష్మి ప్రసన్న బతుకమ్మ ఆడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ హన్వాడ మండల మహిళా అధ్యక్షురాలు నవనీత, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డిదంపతులు



**కొత్తకోట రూరల్ మేజర్ న్యూస్:** వనపర్తి జిల్లా ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలు భీమ ప్రసన్నలక్ష్మి ఆధ్వర్యంలో కొత్తకోట పట్టణ కేంద్రంలోని బి పి ఆర్ గార్డెన్ లో శుక్రవారం రాత్రి నిర్వహించిన బతుకమ్మ సంబరాలు కార్యక్రమంలో దేవరకద్ర శాసనసభ్యులు జి మధుసూదన్ రెడ్డి మరియు వారి భార్య కవిత తో పాటు తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహిళ అధ్యక్షురాలు ఉప్పల శారద మరియు కార్యదర్శి సామ్రాజ్యలక్ష్మి వనపర్తి జిల్లా అధ్యక్షులు ఇటుకూరి బుచ్చయ్య కొత్తకోట పట్టణ అధ్యక్షుడు భీమ చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు . బతుకమ్మ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు దేవరకద్ర శాసనసభ్యులు జి మధుసూదన్ రెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు ఇట్టి బహుమతులు విశిష్ట డైమండ్స్ మరియు జువెలర్స్ హైదరాబాద్ వారు పలబట్ల శ్రీదేవి ఆనంద్ బాబు స్వంత ఖర్చులతో ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన డాక్టర్ల బృందం



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో శనివారం అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా నుండి డాక్టర్లు సుబోద్, రామలక్ష్మి 10మందితో కూడిన బృందం సందర్శించారు. ఆసుపత్రి సూపరిండెంట్ డా, శివరాం ఆధ్వర్యంలో వారు ఆస్పత్రిలోని అన్ని విభాగాలు తిరిగి అక్కడ అందుతున్న సేవలను, రికార్డులను పరిశీలించారు. ఇండియన్ పబ్లిక్ హెల్త్ స్టాండర్డ్స్ ప్రకారము సేవలు అందుతున్నాయా లేవా ఒకవేళ ఉంటే వాటిని ఏ విధంగా పూర్తి చేయవచ్చు అనే విషయాలను చెక్ లిస్టులో రాసుకోవడం జరిగింది. 108, 102 అంబులెన్స్లను క్షుణ్ణంగా పరిశీలించి అన్ని పరికరాలు ఉన్నాయా లేవా తెలుసుకున్నారు, అత్యవసర కేసులను గత మూడు నెలలుగా ఎన్ని షిఫ్ట్ ఎక్కడెక్కడికి చేశారని వారిని అడిగి తెలుసుకోవడం జరిగింది. ఆస్పత్రిలో అన్ని విభాగాలలో రోగులకు సేవలు, సూచనలు, సలహాలకు సంబంధించిన బోర్డులు చాలా బాగున్నాయని ప్రశంసించారు. సిబ్బంది కొరత ఏమన్నా ఉంటే పై అధికారుల దృష్టికి తీసుకెళ్తామని భరోసా ఇచ్చారు.వారి వెంట వైద్యులు యశోద, శివ, పాండురంగ, స్వప్న, శిరీష, షకీల్, నర్సింగ్ సూపర్డెంట్ శిరోమణి, ఫార్మసిస్ట్ మైకేల్ మనోహర్, సీనియర్ నర్సింగ్ ఆఫీసర్స్ సునీత, జాయ్ మెర్సి, బాలమణి, అనిత, పారామెడికల్ సిబ్బంది రహీమ్, రఘు, శ్రీకాంత్, వెంకటస్వామి, రాహుల్, శానిటేషన్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# వనపర్తిలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ప్రారంభం

**- సాంకేతిక నైపుణ్యంతోనే ఉద్యోగ భద్రత**

**- తూడి మేఘా రెడ్డి**



**వనపర్తి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ప్రస్తుత పోటీ యుగంలో చదువు సరిపోదని, సాంకేతిక నైపుణ్యం కూడా ఉండాల్సిన అవసరం ఉందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి శనివారం మల్లేపల్లి, హైదరాబాద్ ఐటీఐ కళాశాల ప్రాంగణం నుండి రాష్ట్రవ్యాప్తంగా 65 అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను వర్చువల్‌గా ప్రారంభించారు. ఇందులో భాగంగా వనపర్తి జిల్లా నాగవరం శివారులో రూ.6.76 కోట్ల వ్యయంతో నిర్మించిన సెంటర్ ను కూడా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యుడు తూడి మేఘా రెడ్డితో పాటు ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జి. చిన్నారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, విద్యార్థులు కేవలం డిగ్రీలు పూర్తి చేస్తే ఉద్యోగాలు రావడం లేదని, టాటా సంస్థ సహకారంతో పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను అందించే విధంగా అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లు ఏర్పాటు చేయడం రాష్ట్ర ప్రభుత్వ ముందస్తు ఆలోచన ఫలమన్నారు. వనపర్తి జిల్లాలో మొత్తం రూ.45.15 కోట్ల వ్యయంతో ఏర్పాటవుతున్న ఈ సెంటర్‌కు రాష్ట్ర ప్రభుత్వం రూ.6.76 కోట్లు మంజూరు చేయగా, మిగిలిన నిధులను టాటా సంస్థ భరిస్తుందని వివరించారు. ఇటీవల వనపర్తి జిల్లాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెయ్యి కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన విషయాన్ని గుర్తుచేస్తూ,త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. నిరుద్యోగుల కోసం 'డిట్' అనే పోర్టల్‌ను ప్రభుత్వం ప్రారంభించిందని, జిల్లా యువత అక్కడ నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జి. చిన్నారెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో ఏడాది కాలంలో 65 సెంటర్లు ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి దృష్టిని అభినందించారు. ప్రాక్టికల్ నైపుణ్యం పెరిగితేనే ఉద్యోగ అవకాశాలు వచ్చి చేరతాయన్నారు. టాటా సంస్థతో ఒప్పందం కుదుర్చుకుని, విద్యార్థులకు ఉద్యోగ భద్రత కల్పించే దిశగా అడుగులు వేయడాన్ని సంతోషదాయకంగా అభివర్ణించారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ, సెంటర్‌కు దాదాపు రూ.40 కోట్లు ఖర్చవుతుందని, ఇందులో 90 శాతం నిధులను టాటా సంస్థ భరించిందన్నారు. ఆటోమేషన్, ఎలక్ట్రిక్ వెహికల్, రోబోటిక్స్ వంటి ఆధునిక కోర్సులు అందుబాటులో ఉన్నాయని, ఈ ఏడాది 176 సీట్లు ఉండగా, వచ్చే ఏడాది వాటి సంఖ్య పెరిగే అవకాశం ఉందన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, పార్టీల నాయకులు, విద్యార్థులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# యువతకు ఉపాధి కల్పించేందుకే ఏటీసీ సెంటర్లు ఏర్పాటు

**- 40 కోట్లతో కల్వకుర్తిలో ఏటీసీ సెంటర్ ప్రారంభం**

**- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**





**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యువతకు ఉపాధి కల్పించేందుకే ఏటీసీ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శనివారం కల్వకుర్తి పట్టణంలోని ఐటిఐ కళాశాలలో 40 కోట్లతో నూతనంగా నిర్మించిన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ ఠాకూర్ బాలాజీ సింగ్, స్థానిక నాయకులు, ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ జయమ్మ, అధ్యాపక బృందంతో కలిసి ఎమ్మెల్యే ఏటిసి సెంటర్ ను ప్రారంభించారు. అనంతరం అధునాతన పరికరాలతో ఏర్పాటుచేసిన సెంటర్ ను ఎమ్మెల్యే పరిశీలించారు, ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ టాటా టెక్నాలజీ, రాష్ట్ర ప్రభుత్వము సహకారంతో రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 100 సెంటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. 800 కోట్లతో 65 సెంటర్లు రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైనట్లు ఎమ్మెల్యే తెలిపారు, కల్వకుర్తిలో 40 కోట్లతో ఏపీసీ సెంటర్ ప్రారంభించినట్లు ఎమ్మెల్యే వివరించారు, పదవ తరగతి పాసైన యువతకు ఏటీసీ సెంటర్ లలో ట్రైనింగ్ చేసుకోవచ్చన్నారు, పెద్ద పెద్ద చదువులు చదివి ఉపాధి దొరకక ఎంతోమంది యువత నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ముందు చూపుతో యువత కు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా ఏటిసి సెంటర్లను రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటుకు శ్రీకారం చుట్టినట్లు ఎమ్మెల్యే తెలిపారు, ఈ ఏటీసీ సెంటర్లలో ట్రైనింగ్ తీసుకున్న ప్రతి ఒక్కరికి స్వయం ఉపాధి చేసుకునే అవకాశం ఉంటుందన్నారు, నిరుద్యోగ యువతకు ఇదొక మంచి అవకాశం అని సద్వినియోగం చేసుకోవాల ని ఎమ్మెల్యే సూచించారు, ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ ఠాకూర్ బాలాజీ సింగ్, అసిస్టెంట్ లేబర్ కమిషన్ చంద్రశేఖర్ గౌడ్, ప్రిన్సిపల్ జయమ్మ, నాయకులు ఆనంద్ కుమార్, విజయ్ కుమార్ రెడ్డి, సంజీవ్ యాదవ్, శ్రీకాంత్ రెడ్డి, సురేందర్ రెడ్డి, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు జిల్లెల్ల రాములు, సూర్యలత జిన్నింగ్ మిల్ మేనేజర్ రమణారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, చంద్రకాంత్ రెడ్డి, రమ కాంత్ రెడ్డి, రేష్మా బేగం, కల్వకుర్తి అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ మహేందర్, రాహుల్, పాండురంగారెడ్డి, అనిల్ గౌడ్, దామోదర్ గౌడ్, ఆరిఫ్, దున్న సురేష్, అధ్యాపక బృందం, విద్యార్థులు, తదితరులు ఉన్నారు.

## జూరాల ప్రాజెక్టు 39 గేట్ల ఎత్తివేత

**- ఇన్ఫ్లో నాలుగు లక్షల 31 వేల క్యూసెక్కుల నీటి ప్రవాహం**



**ధరూర్ మేజర్‌న్యూస్:** ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు ఎగువ నారాయణపూర్ ఆల్మట్టి ప్రాజెక్టుల నుంచి అతి భారీగా వరద ప్రవాహం కొనసాగుతుంది రోజురోజుకు వరద ప్రవాహం పెరుగుతూ వస్తూ ఉన్నది ఎగువ కురుస్తున్న వర్షాలకు తోడు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తుండడంతో వరద ప్రవాహము పెరుగుతూ వస్తుంది. ఎగువ ప్రాంతాల నుంచి వరద ప్రవాహం వస్తుంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 9.657 ప్రస్తుత నీటిమట్టం 8.068 టీఎంసీల నీటి నిలువ ఉన్నట్టు ప్రాజెక్టు అధికారులు తెలిపారు. ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు ఇన్ఫ్లో 4,31,000 క్యూసెక్కుల నీటిని ప్రవాహం వస్తున్నాడంతో ప్రాజెక్టు 39 క్రస్ట్ గేట్లు దిగువకు 4,63,982 క్యూసెక్కుల నీటిని దిగువన ఉన్న శ్రీశైలం ప్రాజెక్టును నీటిని వదులుతున్నారు. విద్యుత్ ఉత్పత్తి నిలిపివేశారు అదేవిధంగా బీమాలిఫ్ట్ కుడి ఎడమ కాలువలకు నీటిని నిలిపివేశారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు పడటంతో నీటి నిలుపుదల చేశారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, మిడ్జిల్, జడ్చర్ల, రాజాపూర్, మూసాపేట

వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, కొత్తకోట, అమరచింత, పాన్‌గల్, ఖిల్లఘణపురం,

నాగర్‌కర్నూల్ జిల్లా : బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట, అమ్రాబాద్

జోగులాంబగద్వాల జిల్లా : ఇటిక్యాల, ఎర్రవల్లి, ఉండవెల్లి, వడ్డేపల్లి, గట్టు

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

8008622757